


# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక

ప్రశ్నించడం మన హక్కు




సంపుటి : 1 సంచిక : 210 పేజీలు : 8 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) పచురణ : తాడేపల్లిగూడెం మంగళవారం 9 జూన్ 2026 వెల : 1/-రూ ॥

VOLUME :1 ISSUE : 210 PAGES : 8 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : THADEPALLI GUDEM TUE 9JUNE 2026 PRICE : 1/- RS

Simultaneously Published form : Thadepalligudem, Dr. B.R. Ambedkar Konasema Dist, Narasarao Peta,Bapatla,Visakhapatnam,Kakinada,Ongole, Kadapa,,SPSR Nellore, Circulated by :Srikakulam,manyam,Vizianagaram,East Godavari, Eluru,Guntur, Tirupati,Chittor,Kurnool,Anantapur



## విశాఖ స్టీల్ ప్లాంటులో ఘోర ప్రమాదం..

### హాట్ మెటల్ పడి 9మంది సజీవ దహనం

- హాట్ మెటల్ ల్యాడిల్స్ కిందపడి సజీవదహనం
- స్టీల్ మెల్టింగ్ స్టేషన్-2లో చోటుచేసుకున్న ఘటన
- పలువురికి తీవ్ర గాయాలు.. ఆసుపత్రికి తరలింపు
- మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉందని ఆందోళన

- మిగతా 2లో



## ఆంధ్రా పేపర్ మిల్స్‌కు షోకాజ్ నోటీసులివ్వండి

### అధికారులకు పవన్ ఆదేశం

**పెన్ పవర్ డెస్క్:** గోదావరిలో కాలుష్యానికి కారణమవుతున్న ఆంధ్రా పేపర్ మిల్స్‌కు షోకాజ్ నోటీసులు జారీ చేయాలని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ (ఞుఞుఅ ఞుశ్రీఞుఅ) కాలుష్య నియంత్రణ మండలి అధికారులను ఆదేశించారు. ఇటీవల రాజమహేంద్రవరంలో గోదావరి నది కాలుష్యాన్ని ఆయన క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఆ రోజు సేకరించిన నమూలను ప్రయోగశాలలో పరీక్షించిన అనంతరం వచ్చిన నివేదికలపై రాజమహేంద్రవరం జిల్లా అధికారులతో పవన్ సమీక్షించారు.
నిర్దేశిత పరిమాణం కంటే భారీ స్థాయిలో ప్రమాదకర రసాయనాలు గోదావరిలో కలుస్తున్నట్లు నివేదికలో తేలిందని పవన్ కల్యాణ్ చెప్పారు. ఇంత జరుగుతుంటే అధికారులు ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. నెలకోసారి నమూనాలు

- మిగతా 2లో



## సమాజానికి సిగరెట్ కంటే వైసీపీ హానికరం

- అధికారం కోసం జగన్ ఎన్ని అడ్డదార్లు తొక్కేందుకైనా సిద్ధపడతారన్న కేశవ్
- గొడ్డలి పార్టీ నెవర్ అగైన్, కూటమి అగైన్ అండ్ అగైన్ అనే నినాదాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపు
- పార్టీలో గ్రూపులు కడితే పతనం తప్పదని శ్రేణులకు హెచ్చరిక

**పెన్ పవర్ డెస్క్:**ఏపీ ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ వైసీపీ అధినేత జగన్ లక్ష్యంగా తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. నంద్యాల జిల్లా పర్యటనలో భాగంగా మీడియా సమావేశంలో మాట్లాడిన ఆయన.. వైసీపీ అధినేత జగన్ ప్రజాస్వామ్యవాది కాదని, అధికారం కోసం ఎన్ని అడ్డదార్లయినా తొక్కేందుకు సిద్ధపడతారని మంత్రి పయ్యావుల కేశవ్ విమర్శించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఎప్పుడూ లీగల్ లైన్ దాటి అధికారాన్ని ఉపయోగించరని.. కానీ జగన్ మాత్రం ప్రతిరోజూ లైన్ దాటుతుంటారని ఆరోపించారు. "సిగరెట్ తాగడం ఆరోగ్యంపై ఎంత ప్రభావం చూపుతుందో.. సమాజానికి వైసీపీ అంతకంటే

- మిగతా 2లో

## పరీక్షలంటే తెలియని వారు కూడా బురద జల్లుతున్నారు

- పశ్చిమగోదావరి జిల్లాలో 'మీ భూమి - మీ హక్కు' కార్యక్రమం
- హాజరైన సీఎం చంద్రబాబు
- ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ పేరుతో భూములు కాజేసే ప్రయత్నం జరిగిందని ఆరోపణ
- భద్రతా ఫీచర్లతో రాజముద్ర వేసి కొత్త పాస్‌బుక్కులు ఇస్తున్నామని వెల్లడి
- రికార్డులు ఫోర్జరీ చేసిన ఎమ్మెల్యేపై వైసీపీ ఎందుకు చర్యలు తీసుకోలేదు? అంటూ ప్రశ్న
- గొడ్డలి పార్టీకి రాష్ట్రంలో రాజకీయాలు చేసే అర్హత లేదంటూ ఫైర్
- ఆక్వా రైతులకు అండగా ఉంటాం.. కేంద్రంతో మాట్లాడుతున్నామని భరోసా

**పెన్ పవర్ డెస్క్:**పరీక్షలు అంటే ఏమిటో, రిజర్వేషన్లు అంటే ఏమిటో తెలియని వ్యక్తులు డీఎస్సీ నియామకాలపై బురద జల్లే ప్రయత్నం చేస్తున్నారని ముఖ్యమంత్రి చంద్రబాబు తీవ్రస్థాయిలో మండిపడ్డారు. పశ్చిమగోదావరి జిల్లా ఆచంట మండలం సిద్ధాంతంలో నిర్వహించిన 'మీ భూమి - మీ హక్కు' కార్యక్రమంలో పాల్గొన్న ఆయన, వైసీపీపై తీవ్ర విమర్శలు చేశారు. గత పాలకులు జాబ్ క్యాలెండర్ ఇస్తామని చెప్పి నిరుద్యోగులను దగా చేశారని, తాము అధికారంలోకి వచ్చాక దాదాపు 16 వేల టీచర్ ఉద్యోగాలు ఇచ్చామని గుర్తుచేశారు. ఏం చెప్పాలో తెలియక నేరాలు చేసి, ఎదుటివారిపై దుష్ప్రచారం చేయడమే 'గొడ్డలి పార్టీ' పనిగా పెట్టుకుందని విమర్శించారు. గొడ్డలి పట్టుకునే చేతులకు నాగలి పట్టే రైతులు గుర్తుకురారని, కోడికత్తి డ్రామాలు ఆడేవాళ్లకు వరికోతలు ఎలా తెలుస్తాయని ఎద్దేవా చేశారు.

**భూ రికార్డుల ప్రక్షాళన.. రాజముద్రతో పాస్‌పుస్తకాలు**

భూ వివాదాలకు తావులేని గోదావరి జిల్లాల్లో గత పాలకులు చిచ్చుపెట్టి రికార్డులు తారుమారు చేశారని చంద్రబాబు ఆరోపించారు. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ పేరిట ఓ నల్ల చట్టం తెచ్చి ప్రజల భూములను కాజేయాలని చూశారని, ప్రభుత్వ ఆధీనంలో ఉండాల్సిన రికార్డులను ప్రైవేటుకు అప్పగించే ప్రయత్నం చేశారని అన్నారు. "మేం అధికారంలోకి రాగానే ఆ నల్ల చట్టాన్ని రద్దు చేసి భూ యాజమాన్య హక్కుల్ని కాపాడాం. భూమి మీది, కానీ ఫొటోలు వారివి ముద్రించుకున్నారు. పొలం సరిహద్దు రాళ్లపై కూడా వారి బొమ్మలు వేసుకున్నారు" అని విమర్శించారు. ఈ సమస్యల పరిష్కారానికి బ్లాక్ చెయిన్ టెక్నాలజీ, క్యూఆర్ కోడ్ వంటి పటిష్టమైన చర్యలతో, కరెన్సీ




- మిగతా 2లో

## ఏపీలో రాజ్యసభ ఎన్నికలు... నామినేషన్లు దాఖలు చేసిన కూటమి అభ్యర్థులు

- టీడీపీ అభ్యర్థులుగా సానా సతీష్, చింతకాయల విజయ్, భాష్యం రామకృష్ణ
- అమరావతి అసెంబ్లీ ప్రాంగణంలో నామినేషన్ పత్రాలు దాఖలు
- అభ్యర్థులను శనివారమే ప్రకటించి బీ-ఫారాలు అందించిన చంద్రబాబు
- మిత్రపక్షం జనసేన తరపున లింగమనేని రమేష్ కూడా నామినేషన్

**పెన్ పవర్ డెస్క్:** ఆంధ్రప్రదేశ్‌లో రాజ్యసభ ఎన్నికల ప్రక్రియ వేగవంతమైంది. తెలుగుదేశం పార్టీ (టీడీపీ) తరఫున రాజ్యసభ అభ్యర్థులుగా ఎంపికైన



- మిగతా 2లో

## ఫిలిప్పీన్స్‌ను వణికించిన భూకంపం 35కి పెరిగిన మృతులు..

### సునామీ హెచ్చరికలు జారీ




**పెన్ పవర్ డెస్క్:**దక్షిణ ఫిలిప్పీన్స్ ను సోమవారం తెల్లవారుజామున భారీ భూకంపం కుదిపేసింది. రిక్టర్ స్కేలుపై దీని తీవ్రత 7.8గా నమోదైంది. ఈ భూకంపం ధాటికి మృతుల సంఖ్య 35కి పెరగ్గా.. దాదాపు 200 మందికి పైగా గాయపడినట్లు సమాచారం. మరోవైపు, తీరప్రాంతంలోని పలు నగరాల్లో ఆస్తి నష్టం సంభవించింది. ఈ భూప్రకంపనలకు జనరల్ శాంటోస్ నగరం వణికిపోయింది. ఈ నగరంలో 7 లక్షల మంది జనాభా ఉంటారు. ఇక్కడ ట్యూనా ప్రాసెసింగ్ పరిశ్రమ చాలా పెద్దది. అక్కడి అంతర్జాతీయ విమానాశ్రయం కూడా తీవ్రంగా దెబ్బతింది. తాజాగా సంభవించిన ప్రకృతి విలయాన్ని గత కొన్ని దశాబ్దాల్లో ఫిలిప్పీన్స్‌ను

- మిగతా 2లో

## నవభారత నిర్మాణంలో బొగ్గు రంగానిదే కీలక పాత్ర

- కాంగ్రెస్ హయాంలో కుంభకోణాలకు కేరాఫ్ అడ్రస్ గా బొగ్గు ఉండేదన్న కిషన్ రెడ్డి
- రూ. 1.86 లక్షల కోట్ల బొగ్గు కుంభకోణాన్ని కాగ్ బట్టబయలు చేసిందని వెల్లడి
- తెలంగాణలో బీజేపీ అధికారంలోకి వస్తే సింగరేణి కార్మికుల ఆదాయపు పన్ను ప్రభుత్వమే చెల్లిస్తుందని వ్యాఖ్య



- మిగతా 2లో

## కేసీఆర్‌కు పట్టిన గతే రేవంత్‌కూ పడుతుంది



- కేసీఆర్ పంథాలోనే రేవంత్ నడుస్తున్నారని ఎద్దేవా
- పాలమూరు ప్రాజెక్టులపై చిత్తశుద్ధి లేదని ధ్వజం
- జాతీయ హోదాపై కాంగ్రెస్ ఆరోపణల తిరస్కరణ
- కిషన్ రెడ్డిని పొలిమేరల్లోకి రానివ్వబోమన్న రేవంత్ వ్యాఖ్యలపై ధ్వజం
- తెలంగాణ ఏమైనా రేవంత్ జాగీరా అంటూ మండిపాటు

**పెన్ పవర్ డెస్క్:**పాలమూరు సాగునీటి ప్రాజెక్టులపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఏమాత్రం చిత్తశుద్ధి లేదని బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. రేవంత్ రెడ్డి ఎన్నడూ ఈ ప్రాంత ప్రాజెక్టుల కోసం పోరాడలేదని విమర్శించారు. మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ నడిచిన దారిలోనే రేవంత్ సైతం పయనిస్తున్నారని..

- మిగతా 2లో



## పశ్చిమాసియా ఉద్రిక్తతలు

### తక్షణమే దాడులు ఆపాలన్న భారత్

- పశ్చిమాసియాలో మళ్లీ మొదలైన ఉద్రిక్తతలు
- అంతర్జాతీయ సమాజానికి ఆందోళనకరమన్న భారత్
- దాడులు ఆపాలని సూచన
- ప్రపంచ ఆర్థిక వ్యవస్థపై తీవ్ర ప్రభావం ఉంటుందని ఆందోళన
- దౌత్యపరమైన చర్చల ద్వారా శాంతిని నెలకొల్పాలని హితవు

**పెన్ పవర్ డెస్క్:**పశ్చిమాసియాలో మళ్లీ మొదలైన క్షిపణి దాడులపై భారత్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. ప్రస్తుతం అక్కడ నెలకొన్న పరిస్థితులు అంతర్జాతీయ సమాజానికి అత్యంత ఆందోళనకరంగా మారాయని కేంద్ర విదేశాంగ శాఖ సోమవారం ఓ ప్రకటనలో

- మిగతా 2లో

## ఎడిటర్ వ్యూ

# జనసేనలో ఆపరేషన్ క్లీన్.. క్రమశిక్షణపై పవన్ ఫోకస్

ఏపీలో అధికార కూటమి ప్రభుత్వంలో కీలకమైన భాగస్వామిగా ఉన్న జనసేన పార్టీలో ఇప్పుడు సంచలన పరిణామాలు చోటుచేసుకుంటున్నాయి. ఎన్నికల్లో చారిత్రాత్మక విజయం సాధించి, ఉపముఖ్యమంత్రిగా ప్రభుత్వ పాలనా వ్యవహారాల్లో బిజీగా ఉన్న జనసేన అధినేత పవన్ కళ్యాణ్ చాలా కాలం తర్వాత తన సొంత పార్టీని చక్కదిద్దుకునే పనిని ప్రారంభించారు. పార్టీని పూర్తిగా ప్రక్షాళన చేయాలని నిర్ణయించిన పవన్ కొద్దిరోజులుగా ఆ అంశంపై సీరియస్ గా ఫోకస్ చేశారని అంటున్నారు. పార్టీ కార్యక్రమాలపై నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నవారితోపాటు గ్రూపు రాజకీయాలకు పాల్పడే నేతలకు పవన్ క్లాస్ పీకుతున్నారు. ఇదే లాస్ట్ ఛాన్స్ అనే హెచ్చరికలు పంపుతున్నట్లు చెబుతున్నారు.

### రెండు జిల్లాల కమిటీలు రద్దు

గత కొద్ది రోజులుగా జనసేన పార్టీ క్షేత్రస్థాయి సమస్యపై పవన్ కళ్యాణ్ ఫోకస్ చేశారని టాక్ వినిపిస్తోంది. ప్రభుత్వ బాధ్యతలతోపాటు పార్టీ సంస్థాగత నిర్మాణం దెబ్బతినకుండా ఉండేందుకు ఆయన గట్టి నిర్ణయాలు తీసుకుంటున్నారని అంటున్నారు. ఇందులో భాగంగానే రెండు ఉమ్మడి ఒంగోలు, ప్రకాశం జిల్లాల కమిటీలను పూర్తిగా రద్దు చేసినట్లు చెబుతున్నారు. ఆ రెండు జిల్లాల్లో పార్టీ నేతల తీరుపై తీవ్ర అసంతృప్తిగా ఉన్న అధినేత పవన్ చాలా కాలం నుంచి చక్కదిద్దుకోవాలని సుతిమెత్తగా చెబుతున్నా, వినిపించుకోకపోవడంతో పార్టీ పదవుల నుంచి తప్పించినట్లు చెబుతున్నారు.

ఆదివారం ఉమ్మడి నెల్లూరు జిల్లా జనసేన కార్యవర్గాన్ని రద్దు చేస్తున్నట్లు పవన్ కళ్యాణ్ చేసిన ప్రకటన పార్టీలో తీవ్ర చర్చనీయాంశంగా మారిందని అంటున్నారు. కేవలం జిల్లా కమిటీనే కాకుండా, ఆ జిల్లా పరిధిలో నగర, నియోజకవర్గ, మండల, గ్రామ స్థాయి కమిటీలన్నింటినీ సమూలంగా రద్దు చేస్తూ అధినేత పవన్ ఉత్తర్వులు జారీ చేశారు. జిల్లా నేతల్లో క్రమశిక్షణా రాహిత్యం పెరిగిపోవడం, పార్టీ విధివిధానాలకు భిన్నంగా కొందరు నేతల వైఖరి ఉండటమే దీనికి ప్రధాన కారణమని పార్టీ కేంద్ర కార్యాలయం స్పష్టం చేసింది. నేతల ప్రవర్తన వల్ల క్షేత్రస్థాయిలో కష్టపడే జన సైనికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారనే ఫిర్యాదులు రావడంతో పవన్ ఈ కఠిన నిర్ణయం తీసుకున్నారని అంటున్నారు.

### ప్రకాశం జిల్లా కమిటీపై ముందే యాక్షన్

ఇక నెల్లూరు కంటే ముందే గత నెలలో ఉమ్మడి ప్రకాశం జిల్లా కమిటీపై కూడా పవన్ కళ్యాణ్ ఇలాంటి కఠిన నిర్ణయమే తీసుకున్నారని గుర్తు చేస్తున్నారు. ఒంగోలు డెవలప్‌మెంట్ అథారిటీ చైర్మన్ షేక్ రియాజ్ అధ్యక్షుడిగా ఉన్న ప్రకాశం జిల్లా కమిటీలో అంతర్గత విభేదాలు, నేతల మధ్య సమన్వయ లోపం తీవ్రస్థాయికి చేరడంతో ఆ కమిటీని కూడా రద్దు చేశారని అంటున్నారు. కమిటీలో 28 మంది ఉంటే 56 గొడవలు పడుతున్నారంటూ పవన్ కళ్యాణ్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసినట్లు పార్టీ వర్గాలు చర్చించుకుంటున్నాయి.

### కేంద్ర కార్యాలయం చేతుల్లోకి పగ్గాలు

కమిటీలు రద్దయిన నెల్లూరు, ప్రకాశం జిల్లాల్లో కొత్త కార్యవర్గాలను నియమించేంత వరకు పార్టీ వ్యవహారాల పర్యవేక్షణ బాధ్యతలను మంగళగిరిలోని జనసేన కేంద్ర కార్యాలయమే నేరుగా చూసుకోనుందని చెబుతున్నారు. సమర్థులైన నేతలకు బాధ్యతలు అప్పగించే వరకు ఆయా జిల్లాల్లో పార్టీ వ్యవహారాలను నేరుగా పార్టీ కేంద్ర కార్యాలయం నుంచే పర్యవేక్షిస్తారని స్పష్టం చేశారు. దీనివల్ల గ్రూపు రాజకీయాలకు ఫుల్ స్టాప్ పెట్టే అవకాశం ఉంటుందని పవన్ భావిస్తున్నారని అంటున్నారు. కొంతకాలం నేతల తీరును పరిశీలించిన తర్వాత అందరినీ కలుపుకుని వెళ్లే నాయకులకు బాధ్యతలు అప్పగిస్తారని చెబుతున్నారు.

### పవన్ మార్క్ పాలిటిక్స్

సాధారణంగా అధికారంలోకి వచ్చిన తర్వాత ఏ రాజకీయ పార్టీ అయినా అంతర్గత గొడవలను పెద్దగా పట్టించుకోదు. కానీ పవన్ కళ్యాణ్ భిన్నమైన శైలిని ప్రదర్శిస్తున్నారని అభిప్రాయం వ్యక్తం అవుతోంది. తనను నమ్మి ఓట్లేసిన ప్రజలకు జవాబుదారీగా ఉండటంతో పాటు, పార్టీలో క్రమశిక్షణే పరమావధి అని ఆయన సంకేతాలిస్తున్నారని చెబుతున్నారు. అధికార ఉందని ఇష్టానుసారం పనిచేస్తే సొంత పార్టీ వారినైనా క్షమించేది లేదని ఈ నిర్ణయాల ద్వారా పవన్ కళ్యాణ్ హెచ్చరిస్తున్నారని అంటున్నారు. ఈ 'రిపేర్లు' త్వరలోనే మరికొన్ని జిల్లాలకు కూడా విస్తరించే అవకాశం ఉందనే చర్చ జనసేనలో హాట్ పెంచేస్తోందని అంటున్నారు.

# విశాఖ స్టీల్ ప్లాంటులో ఘోర ప్రమాదం..

విశాఖపట్నం: విశాఖ స్టీల్ ప్లాంట్‌లో ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. సోమవారం స్టీల్‌ప్లాంట్‌లోని ఎస్ఎంఎస్-2, ఎస్‌టీసీ-3 హీట్ ఎఫ్‌జీలో స్టీల్ మెటల్ లిక్విడ్ ల్యాడిల్ పేలడంతో ఉక్కుద్రవం లీకై మంటలు చెలరేగాయి. ఈ ప్రమాదంలో 9 మంది మృతి చెందగా.. పలువురు గాయపడ్డారు. ఇద్దరి పరిస్థితి విషమంగా ఉంది. 1,500 డిగ్రీల వేడితో స్టీల్ మెటల్ లిక్విడ్ ల్యాడిల్ ద్వారా ఉక్కుద్రవాన్ని లిఫ్ట్ చేస్తుండగా ఈ ప్రమాదం జరిగినట్లు తెలుస్తోంది. ప్రమాదం సంభవించడంతో భయాందోళనకు గురైన కార్మికులు, ఉద్యోగులు బయటకు పరుగులు తీశారు. అగ్నిమాపక సిబ్బంది ఘటనాస్థలికి చేరుకొని మంటలు ఆర్పేందుకు యత్నిస్తున్నారు. మృతులు అప్పారావు, ప్రభాకర్‌రావు, కృష్ణ, రమణ, త్రినాథ్, అప్పలరాజు, కుమార్‌గా గుర్తించారు. మరో ఇద్దరి వివరాలు తెలియాల్సి ఉంది. వీరిలో ఐదుగురు విశాఖ స్టీల్ ఉద్యోగులు కాగా.. ముగ్గురు ఒప్పంద కార్మికులని అధికారులు తెలిపారు.

### సీఎం చంద్రబాబు దిగ్భ్రాంతి

విశాఖ స్టీల్‌ప్లాంట్‌లో జరిగిన ప్రమాదంపై ఏపీ సీఎం చంద్రబాబు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ప్రమాద ఘటనపై అధికారులతో మాట్లాడారు. పలువురు కార్మికులు చనిపోవడంపై తీవ్ర విచారం వ్యక్తం చేశారు. క్షతగాత్రులకు మెరుగైన చికిత్స అందించాలని, అన్ని శాఖలు సమన్వయంతో సహాయక చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ప్రస్తుత పరిస్థితి, సహాయక చర్యలను స్టీల్ ప్లాంట్ అధికారులు చంద్రబాబుకు వివరించారు.

### కేంద్రమంత్రి కుమారస్వామి తీవ్ర విచారం

విశాఖ స్టీల్‌ప్లాంట్‌లో ఘోర ప్రమాదంపై కేంద్ర భారీ పరిశ్రమలు, ఉక్కు శాఖమంత్రి హెచ్‌డీ కుమారస్వామి తీవ్ర విచారం వ్యక్తం చేశారు. సంబంధిత అధికారులతో మాట్లాడానని, అక్కడి పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ మేరకు ఆయన 'ఎక్స్'లో పోస్టు పెట్టారు. ఈ ప్రమాదానికి దారి తీసిన పరిస్థితులను అధికారులు పరిశీలిస్తున్నారని.. బాధితులకు అన్ని రకాలుగా సహాయం అందిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ విషాద సమయంలో బాధిత కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ప్రార్థించారు. కార్మికుల భద్రత, శ్రేయస్సే తమకు అత్యంత ప్రాధాన్యత అని పేర్కొన్నారు.

### స్పందించిన హోంమంత్రి అనిత

విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రమాదంపై హోంమంత్రి అనిత స్పందించారు. విజయనగరం పర్యటనలో ఉన్న మంత్రి.. ప్రమాదం విషయం తెలిసిన వెంటనే హుటాహుటిన విశాఖకు బయలుదేరారు. విశాఖ జిల్లా కలెక్టర్, నగర పోలీస్ కమిషనర్‌తో ఫోన్‌లో మాట్లాడారు. ప్రమాదానికి సంబంధించి వివరాలపై ఆరా తీశారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని అధికారులను మంత్రి ఆదేశించారు. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని మంత్రి అనిత హామీ ఇచ్చారు. కేంద్రమంత్రి భూపతి రాజు శ్రీనివాసవర్మ, రాష్ట్ర మంత్రి నారా లోకేశ్ ఘటనపై ఆరా తీశారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని అధికారులకు సూచించారు.

# నవభారత నిర్మాణంలో బొగ్గు రంగానిదే కీలక పాత్ర

నవభారత నిర్మాణంలో బొగ్గు రంగం అత్యంత కీలకమైన పాత్ర పోషిస్తోందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి స్పష్టం చేశారు. హైదరాబాద్‌లోని ఫిల్మ్ నగర్ కల్చరల్ సెంటర్ లో జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీ, గత యూపీఏ ప్రభుత్వంపై ఆయన తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. కాంగ్రెస్ హయాంలో 'బొగ్గు' అంటే కేవలం కుంభకోణాలు, అవినీతి, అనిశ్చితికి మాత్రమే కేరాఫ్ అడ్రస్‌గా మారిందని మండిపడ్డారు.

గత యూపీఏ పాలనలో బొగ్గు శాఖ మంత్రిగా పనిచేసిన వ్యక్తి జైలుకు కూడా వెళ్లారని కిషన్ రెడ్డి ఈ సందర్భంగా గుర్తుచేశారు. ఆ కాలంలో ఏకంగా రూ. 1.86 లక్షల కోట్ల భారీ బొగ్గు కుంభకోణాన్ని కాగ్ బట్టబయలు చేసిందని, ఆ తర్వాత సుప్రీంకోర్టు సైతం యూపీఏ ప్రభుత్వం కేటాయించిన అన్ని బొగ్గు గనుల కేటాయింపులను రద్దు చేసిందని పేర్కొన్నారు. దీనికి భిన్నంగా, గత 12 ఏళ్ల ఎన్డీయే పాలనలో బొగ్గు రంగాన్ని అవినీతి రహితంగా మార్చామని... ప్రస్తుతం దేశంలో బొగ్గు నిల్వలు రికార్డు స్థాయిలో 189 మిలియన్ టన్నులకు చేరుకున్నాయని తెలిపారు.

భవిష్యత్ ప్రణాళికల గురించి మాట్లాడుతూ... ప్రభుత్వం ప్రస్తుతం 'అండర్‌గ్రౌండ్ కోల్ గ్యాసిఫికేషన్' (బొగ్గు వాయువుగా మార్చే ప్రక్రియ) పై చురుగ్గా అధ్యయనం చేస్తోందని మంత్రి వెల్లడించారు. దీనిపై ప్రైవేట్ కంపెనీలతో జూన్ 11న ఒక కీలక సమావేశం జరగనుందని, 2028 నాటికి అన్ని బొగ్గు బ్లాకులను మూసివేయాలనే లక్ష్యంతో కేంద్రం పనిచేస్తోందని తెలిపారు. అలాగే క్రిటికల్ మినరల్స్ మిషన్ కింద రూ. 1,500 కోట్లు మంజూరు చేశామని.. ప్రస్తుతం భారతదేశం 24 రకాల కీలక ఖనిజాలను దిగుమతి చేసుకుంటోందని, ఇందులో భాగంగానే అర్జెంటీనాలో 6 క్రిటికల్ మినరల్ బ్లాకులను ప్రభుత్వం దక్కించుకుందని వివరించారు.

రాష్ట్రంలో భవిష్యత్తులో బీజేపీ అధికారంలోకి వస్తే.. సింగరేణి కార్మికులు చెల్లించాల్సిన ఆదాయపు పన్నును ప్రభుత్వమే స్వయంగా చెల్లిస్తుందని హామీ ఇచ్చారు. తెలంగాణలో పార్టీ రాజకీయ ఉనికిని బలోపేతం చేయడంతో పాటు.. అభివృద్ధి, సంక్షేమ హామీలను ప్రజల్లోకి తీసుకెళ్లే వ్యూహంలో భాగంగా కేంద్రమంత్రి చేసిన ఈ వ్యాఖ్యలు ఇప్పుడు రాజకీయ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారాయి.

# ఫిలిప్పీన్స్‌ను వణికించిన భూకంపం 35కి పెరిగిన మృతులు..

- మొదటి పేజి తరువాయి

తాకిన అత్యంత శక్తిమంతమైన భూకంపాల్లో ఒకటిగా చెబుతున్నారు. దీని ప్రభావానికి పలు భవనాలు కుప్పకూలిపోయాయి. కొండచరియలు విరిగిపడ్డాయి. జనరల్ శాంటోస్‌లో పలు భవనాలు కుప్పకూలాయి. ఓ ముఖ్యమైన వంతెనకు బీటలు ఏర్పడినట్లు అధికారులు తెలిపారు. భూకంప ప్రభావిత ప్రాంతాల్లో సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. భూకంపం రాగానే.. ప్రభావిత తీర ప్రాంతాల ప్రజల్ని అప్రమత్తం చేసిన అధికారులు.. తక్షణమే ఎత్తైన ప్రాంతాలకు తరలి వెళ్లాలని సూచించారు. జనరల్ శాంటోస్‌కు నైరుతి దిశగా 8 మైళ్ల దూరంలో 6.2 మైళ్ల లోతులో భూకంప కేంద్రం ఉన్నట్లు శాస్త్రవేత్తలు గుర్తించారు. దీంతో 10 అడుగుల ఎత్తున సునామీ అలలు విరుచుకుపడొచ్చని ఫిలిప్పీన్స్ వాసులను హెచ్చరించారు. మరోవైపు ఇండోనేషియా, మలేసియాలో 3 అడుగుల ఎత్తు వరకు సముద్రపు అలలు ఎగసిపడే అవకాశం ఉందని పసిఫిక్ సునామీ సెంటర్ పేర్కొంది. తైవాన్, జపాన్, పపువా న్యూ గినియా కూడా ప్రభావితం కావొచ్చని అంచనా వేశారు. ఫిలిప్పీన్స్ తీరంలో మూడు అడుగుల ఎత్తు వరకు సునామీ అలలు ఎగసిపడ్డాయి.

# సమాజానికి సిగరెట్ కంటే వైసీపీ హానికరం

- మొదటి పేజి తరువాయి

హానికరం" అని వ్యాఖ్యానించారు. ఆంధ్రప్రదేశ్‌లో మళ్లీ జగన్ అరాచక పాలన రాకూడదంటే.. 'గొడ్డలి పార్టీ నెవర్ అగైన్, కూటమి అగైన్ అండ్ అగైన్' అనే నినాదాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని మంత్రి పిలుపునిచ్చారు. ప్రజలు ఇచ్చిన 93 శాతం స్ట్రైక్ రేటుతో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి విజయవంతంగా రెండేళ్లు పూర్తి చేసుకుందని గుర్తుచేశారు.

పోలింగ్ బూత్ స్థాయిలో వెనకడుగు వేయకుండా నిలబడిన కార్యకర్తల శ్రమ, ధైర్యమే ఈ చారిత్రాత్మక విజయానికి కారణమన్నారు. కార్యకర్తల త్యాగాలను మరిచిపోతే ఏ రాజకీయ పార్టీ కూడా మనుగడ సాగించలేదని.. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో సర్పంచులు, ఎంపీటీసీలు, జడ్పీటీసీలను గెలిపించుకోవడానికి నేతలంతా కష్టపడాల్సిన సమయం ఆసన్నమైందని తెలిపారు.

పార్టీలో గ్రూపు రాజకీయాలు కడితే పతనం తప్పదని నేతలను, కార్యకర్తలను పయ్యావుల హెచ్చరించారు. చిన్నచిన్న అలకలు వీడి అందరూ కలిసికట్టుగా పనిచేయాలని, ఏవైనా సమస్యలుంటే కొట్లాడైనా పరిష్కరించుకోవాలి తప్ప పార్టీకి దూరం కావొద్దని సూచించారు. "మనం ప్రభుత్వంలో ఉన్నామని నిద్రపోవద్దు.. రాయలసీమ రాజకీయాల్లో ఎప్పుడూ అప్రమత్తత అవసరం" అని పేర్కొంటూ.. టీడీపీ శ్రేణులు ఓటర్ లిస్ట్‌పై పూర్తి పట్టు సాధించాలని దిశానిర్దేశం చేశారు. అలాగే, తమ కూటమి ప్రభుత్వం రాయలసీమను 'హార్టికల్చర్ హబ్' (ఉద్యానవన కేంద్రం) గా మార్చడమే ప్రధాన లక్ష్యంగా పెట్టుకుందని స్పష్టం చేశారు.

# ఆంధ్రా పేపర్ మిల్స్‌కు షోకాజ్ నోటీసులివ్వండి

- మొదటి పేజి తరువాయి

సేకరిస్తున్నట్లు అధికారులు బదులు ఇచ్చారు. మరి అలాంటప్పుడు ఇంత కలుషితమవుతుంటే చర్యలు ఎందుకు తీసుకోలేదని అసహనం వ్యక్తం చేశారు. వెంటనే ఆంధ్రా పేపర్ మిల్స్ యాజమాన్యానికి షోకాజ్ నోటీసులు జారీ చేయాలన్నారు. పర్యవేక్షణ సరిగా చేయని రాజమహేంద్రవరం కార్పొరేషన్‌కు కూడా నోటీసులు ఇవ్వాలని కాలుష్య నియంత్రణ మండలి అధికారులను పవన్ ఆదేశించారు. గోదావరి పుష్కరాలు పరిశుభ్రమైన వాతావరణంలో నిర్వహించేందుకు అన్ని చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.

# పరీక్షలంటే తెలియని వారు కూడా బురద జల్లుతున్నారు

- మొదటి పేజి తరువాయి

నోట్ల తరహా భద్రతా ఫీచర్లతో రాజముద్రతో కూడిన పట్టాదారు పాస్‌పుస్తకాలు జారీ చేస్తున్నట్లు వివరించారు. ఇప్పటికే 6,688 గ్రామాల్లో రీసర్వే పూర్తి చేసి 26.46 లక్షల పాస్‌పుస్తకాలు జారీ చేశామని, నిర్దేశిత గడువులోగా మొత్తం 90 లక్షల పుస్తకాలను రైతులకు అందజేస్తామని తెలిపారు. రెవెన్యూ శాఖలో సమూల మార్పులు తెచ్చి, 1.37 లక్షల ఎకరాల సర్వీస్ ఇనామ్ భూములను 22ఏ నుంచి తప్పించామని పేర్కొన్నారు.

### రెండేళ్ల పాలన.. అభివృద్ధి, సంక్షేమం

కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలనను విజయవంతంగా పూర్తి చేసుకుందని చంద్రబాబు తెలిపారు. ఈ విజయాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు మూడు ప్రాంతాల్లో సభలు పెడుతున్నామన్నారు. "అభివృద్ధిని తిరిగి ట్రాక్‌లో పెట్టాం. అందుకే రాష్ట్రానికి రూ.20 లక్షల కోట్ల పెట్టుబడులు వస్తున్నాయి, యువతకు ఉద్యోగాలు లభిస్తున్నాయి. సంక్షేమంలో దేశంలో ఎవరూ చేయలేని విధంగా ప్రజలకు మేలు చేస్తున్నాం. సూపర్ సిక్స్‌లో చెప్పిన వాటికంటే అదనంగానే ఇచ్చాం" అని అన్నారు. అన్నదాత సుఖీభవ కింద కేంద్రం వాటాతో కలిపి రైతులకు ఏటా రూ.20 వేలు అందిస్తున్నామని చెప్పారు.

### గోదావరి జిల్లాలకు పెద్దపీట

దేశానికే అన్నం పెట్టే అన్నపూర్ణగా ఉన్న గోదావరి జిల్లాల అభివృద్ధికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని చంద్రబాబు హామీ ఇచ్చారు. గత ప్రభుత్వంలో ధాన్యం అమ్ముకోవడానికి రైతులు పడిన ఇబ్బందులను గుర్తుచేస్తూ, తాము 24 గంటల్లోనే డబ్బులు జమ చేస్తున్నామని తెలిపారు. ఆక్వా రైతులకు యూనిట్ విద్యుత్‌ను రూ.1.50కే అందిస్తున్నామని, ఫీడ్ ధరల పెరుగుదల సమస్యను కేంద్రం దృష్టికి తీసుకెళ్లామని, త్వరలోనే సానుకూల నిర్ణయం వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ ప్రాంతంలో ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమలు, ఆక్వా రంగానికి అధిక ప్రాధాన్యత ఇస్తామన్నారు.

### గొడ్డలి పార్టీకి రాజకీయాలు చేసే అర్హత లేదు

తెలంగాణలో ఎమ్మార్వో, జేసీ సంతకాలు ఫోర్జరీ చేసి రూ.1500 కోట్ల భూకుంభకోణానికి పాల్పడిన వినుకొండ మాజీ ఎమ్మెల్యేను వైసీపీ అధ్యక్షుడు ఎందుకు సస్పెండ్ చేయలేదని చంద్రబాబు ప్రశ్నించారు. తిరుమల లడ్డూ ప్రసాదాన్ని కూడా కల్తీ చేసి అపవిత్రం చేశారని ఆరోపించారు. రాష్ట్రంలో రాజకీయాలు చేసే అర్హత 'గొడ్డలి పార్టీ'కి లేదని, వారు రాష్ట్ర ప్రజలకు, నిరుద్యోగులకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. రాష్ట్రం అభివృద్ధి పథంలో ముందుకు వెళ్లాలంటే గంజాయి బ్యాచ్‌లను, గొడ్డలి పార్టీ వ్యక్తులను ప్రజలు దూరంగా పెట్టాలని పిలుపునిచ్చారు.

# పశ్చిమాసియా ఉద్రిక్తతలు

- మొదటి పేజి తరువాయి

స్పష్టం చేసింది. ఇరు పక్షాలు తక్షణమే దాడులను ఆపి, ఉద్రిక్తతలను తగ్గించుకోవాలని పిలుపునిచ్చింది. ఈ ఘర్షణలకు ఇప్పటికే 100 రోజులు దాటిపోయాయని, దీనివల్ల అమాయక ప్రజలు అపారమైన మానసిక, శారీరక క్షోభను అనుభవిస్తున్నారని భారత్ పేర్కొంది. ఈ యుద్ధ ప్రభావం కేవలం ఆ ప్రాంతానికే పరిమితం కాకుండా ప్రపంచ ఆర్థిక వ్యవస్థ, అంతర్జాతీయ ఇంధన సరఫరాలపై తీవ్ర ప్రతికూల ప్రభావాన్ని చూపుతోందని ఆందోళన వ్యక్తం చేసింది. పౌరులకు ఎలాంటి హాని కలగకుండా చూడాలని, దౌత్యపరమైన చర్చల ద్వారా శాంతిని నెలకొల్పాలని కోరింది. మరోవైపు ఉద్రిక్తతలు గరిష్ఠ స్థాయికి చేరడంతో ఢిల్లీలోని ఇరాన్ ఎంబసీ, ఇరాన్‌లోని భారత రాయబార కార్యాలయం తమ పౌరులకు హెచ్చరికలు జారీ చేశాయి. భారతీయులు ఎవరూ ఇరాన్ ప్రాంతానికి ప్రయాణాలు చేయవద్దని సూచించాయి. ఇప్పటికే అక్కడ ఉన్న భారతీయ పౌరులు అందుబాటులో ఉన్న రవాణా సౌకర్యాల ద్వారా వీలైనంత త్వరగా ఆ దేశాన్ని విడిచి రావాలని అత్యవసర అడ్వైజరీ ఇచ్చాయి. ఇప్పటివరకు సుమారు 2,361 మంది భారతీయులను సురక్షితంగా స్వదేశానికి తీసుకువచ్చినట్లు ప్రభుత్వం వెల్లడించింది.

# కేసీఆర్‌కు పట్టిన గతే రేవంత్‌కూ పడుతుంది

- మొదటి పేజి తరువాయి

ఆ కారణంగా కేసీఆర్‌కు పట్టిన గతే ఆయనకూ పడుతుందని ఆమె హెచ్చరించారు. సీఎం రేవంత్‌కు కేవలం ప్రచార ఆర్భాటాల మీద ఉన్న శ్రద్ధ.. అభివృద్ధిపై లేదని అరుణ ఆరోపించారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి రెండున్నరేళ్లు కావస్తున్నా పాలమూరు ప్రాజెక్టులను ఎందుకు పూర్తి చేయలేకపోయారని ప్రశ్నించారు. పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి జాతీయ హోదా ఇవ్వకుండా కేంద్ర ప్రభుత్వం అడ్డుపడుతోందన్న కాంగ్రెస్ ఆరోపణలను ఆమె పూర్తిగా కొట్టిపారేశారు. ఉమ్మడి రాష్ట్ర విభజన సమయంలోనే ఈ ప్రాజెక్టుకు జాతీయ హోదా అంశాన్ని కాంగ్రెస్ పార్టీ ఎందుకు చట్టంలో పెట్టలేదని నిలదీశారు. రాష్ట్ర బీజేపీ నేతలు తప్పించుకు తిరుగుతున్నారని, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డిని తెలంగాణ పొలిమేర కూడా దాటనివ్వబోమని రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై డీకే అరుణ తీవ్రంగా మండిపడ్డారు. "పొలిమేర దాటనీయకపోవడానికి తెలంగాణ ఏమైనా రేవంత్ రెడ్డి జాగీరా?" అంటూ ఘాటుగా ప్రశ్నించారు. రేవంత్ రెడ్డి ప్రజల మధ్యకు వెళ్లలేకనే చుట్టూ భారీ సెక్యూరిటీ పెట్టుకుని

తిరుగుతున్నారని విమర్శించారు. రానున్న రోజుల్లో రేవంత్‌నే తెలంగాణ పొలిమేరల్లోకి రాకుండా చేయడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని వ్యాఖ్యానించారు.

తెలంగాణ ప్రజలు కాంగ్రెస్ పార్టీ చెబుతున్న అబద్ధాలను గమనిస్తున్నారని అరుణ పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా కాంగ్రెస్‌పై తీవ్ర వ్యతిరేకత వస్తోందని.. అదే సమయంలో బీజేపీకి ప్రజా మద్దతు క్రమంగా పెరుగుతోందని తెలిపారు. తెలంగాణలో తదుపరి తమ పార్టీ అధికారంలోకి రావాలని ప్రజలు బలంగా కోరుకుంటున్నారని డీకే అరుణ ధీమా వ్యక్తం చేశారు.

# ఏపీలో రాజ్యసభ ఎన్నికలు... నామినేషన్లు దాఖలు చేసిన కూటమి అభ్యర్థులు

- మొదటి పేజి తరువాయి

సానా సతీష్, చింతకాయల విజయ్, భాష్యం రామకృష్ణ సోమవారం తమ నామినేషన్ పత్రాలను దాఖలు చేశారు. అమరావతిలోని అసెంబ్లీ ప్రాంగణంలో ఉన్న రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో పార్టీ ముఖ్య నేతలు, కార్యకర్తలతో కలిసి వారు తమ నామినేషన్లను సమర్పించారు. అంతకుముందు, వారు మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

టీడీపీ జాతీయ అధ్యక్షుడు, ముఖ్యమంత్రి చంద్రబాబు ఈ ముగ్గురి పేర్లను ఖరారు చేసి, వారికి బీ-ఫారాలను అందజేశారు. సామాజిక సమీకరణాలు, పార్టీ పట్ల విధేయతను పరిగణనలోకి తీసుకుని బీసీ వర్గానికి చెందిన సాన సతీష్‌కు తిరిగి అవకాశం కల్పించగా, యువతకు ప్రాతినిధ్యంగా చింతకాయల విజయ్‌ను, పార్టీకి సుదీర్ఘకాలంగా అండగా ఉంటున్న విద్యావేత్త భాష్యం రామకృష్ణను అభ్యర్థులుగా ఎంపిక చేశారు.

కాకినాడకు చెందిన సాన సతీష్ ఇప్పటికే రాజ్యసభ సభ్యుడిగా కొనసాగుతున్నారు. భాష్యం విద్యాసంస్థల అధినేత రామకృష్ణ, ప్రతిపక్షంలో ఉన్న కష్టకాలంలోనూ పార్టీకి ఆర్థికంగా, నైతికంగా అండగా నిలిచారు. టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ప్రస్తుత అసెంబ్లీ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడి కుమారుడైన విజయ్, గతం ఎన్నికల్లో లోక్‌సభ టికెట్ ఆశించినప్పటికీ పార్టీ ఆదేశాల మేరకు వెనక్కి తగ్గి క్రమశిక్షణతో పనిచేశారు. ఇదే సమయంలో, కూటమిలోని జనసేన పార్టీ తరఫున లింగమనేని రమేష్ కూడా తన నామినేషన్ దాఖలు చేశారు. అయితే, టీడీపీ అభ్యర్థుల జాబితాలో మహిళలకు స్థానం కల్పించలేదని వైసీపీ విమర్శించింది. జూన్ 18న రాజ్యసభ ఎన్నికలు జరగనుండగా, అసెంబ్లీలో కూటమికి ఉన్న భారీ సంఖ్యాబలం దృష్ట్యా ఎన్డీఏ అభ్యర్థుల విజయం లాంఛనమేనని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.

## ఆగని మట్టి మాఫియా ఆగడాలు ప్రభుత్వ ఆదాయానికి తూట్లు పట్టించుకోని రెవెన్యూ యంత్రాంగం

**సీతానగరం, పెన్ పవర్, జూన్ :08:**మట్టి మాఫియా ఆగడాలకు అడ్డు అదుపు లేకుండా మట్టి అక్రమ రవాణా యధేచ్ఛగా సాగుతుంది. కొరుకోండ మండలం వైపు నుంచి రాఘవపురం చెరువు నుండి మట్టిని అక్రమంగా తరలిస్తూ ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నారు. చోట మోట నాయకులు వారి జేబులు నింపుకుంటున్నారు. యధేచ్ఛగా రాత్రి పగలు తేడా లేకుండా సీతానగరం మండలం వైపుకు వంగలపూడి పంట పొలాల రహదారి మీదుగా లారీలతో భారీగా తరలివస్తున్నారు . అధికారులు చూసి చూడనట్లు ఉండడంతో మట్టి మాఫియా ఆగడాలు పేట్రేగిపోతూ అక్రమ రవాణా కొనసాగిస్తున్నారు. మట్టిని తరలిస్తున్నారని స్థానికులు ఆవేదన చెందుతున్నా అటువైపు కన్నెత్తి చూసే సాహసాన్ని కూడా అధికార యంత్రాంగం చేయడం లేదు ఎవరో ఒకరు ఫిర్యాదు చేసినప్పుడు మాత్రమే అటువైపు వెళ్తున్నారు. మట్టి మాఫియా అడ్డుకట్ట వేసే చర్యలు అధికారులు చేపట్టకపోవడం పత్రికల్లో తరచు వీటిపై పలుసార్లు ప్రచురించిన అధికారులు స్పందించకపోవడం పై స్థానికులు పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. మట్టి త్రవ్వకాలు జరిపి ప్రభుత్వ



ఆదాయానికి తూట్లు పొడుస్తూ కోట్లకు పడగలెత్తుతున్నారు. మట్టిని తరలిస్తున్న ఆర్డీవో అధికారులు రెవెన్యూ సిబ్బంది ఎవరు పట్టించుకోకపోవడంతో పలు అనుమానాలకు తావిస్తున్నాయి. మండలంలో అధికారులు తరచూ సంచరిస్తూ ఇటువంటి అక్రమార్కులకు కళ్లెం వేయాలని స్థానికులు మండల ప్రజలు ఆరోపిస్తున్నారు.

పెన్ పవర్
పోలవరం - ఏలూరు
తూర్పుగోదావరి - పశ్చిమ గోదావరి

# పక్కాగా పంచాయితీల ఆస్తుల లెక్క

- విలువైన భూములు..స్థలాలపై సర్వే
- డిఆర్‌డిఎకి అందనున్న నివేదిక

**ఏలూరు జూన్ 8 పెన్‌పవర్ :** జిల్లాలో పంచాయితీ ఆస్తులు గుర్తించేందుకు ప్రభుత్వం నడుం బిగించింది.లెక్కలు పక్కాగా వేసి నివేదికలు పంపమని పంచాయితీ అధికారులకు ఆదేశాలిచ్చింది.ప్రతి గ్రామంలోనూ సర్వే చేయాలని రాష్ట్ర పంచాయితీరాజ్ శాఖ ఉన్నతాధికారులకు ఆదేశాలు ఇవ్వడంతో స్థానిక అధికారులు పనుల్లో నిమగమయ్యారు.పంచాయితీలకు ఎక్కడ ఎక్కడ ఏయే ఆస్తులు ఉన్నాయి.వాటి విలువ ఎంత?ఏమయినా ఆక్రమణలో ఉన్నాయా ?ఆస్తుల పత్రాలు ఎక్కడ భద్రపరిచారన్నది సమగ్రంగా వివరాలు సేకరిస్తున్నారు.పంచాయితీ కార్యాలయాలకు ఉన్న స్థలాలు,డంపింగ్ యార్డులు,గ్రామాల్లో లేఔట్లు వేసిన వారు పంచాయితీకి కేటాయించిన రిజిస్ట్రేషన్ చేసిన ప్రజాప్రయెజన స్థలాలు ఇటా అన్ని రకాల ఆస్తుల లెక్క తేలుస్తున్నారు.రెండు నెలల్లో ఆస్తుల వివరాలు సేకరణ పూర్తి చేయాలని సూచించడంతో పంచాయితీల్లో పాత రికార్డులన్నీ బయటకు తీస్తున్నారు

**గ్రామీణాభివృద్ధి సంస్థకు నివేదిక :**

పంచాయితీల ఆస్తుల వివరాలపై సమగ్ర సర్వే నివేదికతో పాటు క్షేత్ర స్థాయిలో ప్రజల సలహాలు,సూచనలు తీసుకుని జిల్లా గ్రామీణఅభివృద్ధి సంస్థకు నివేదిక పంపిస్తారు.గ్రామాభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యలు నివేదికలో వివరిస్తారు.జిల్లాలో జాతీయ రహదారుల వెంబడి భూముల విలువలు బాగా పెరగడంతో గ్రామాల్లో



సైతం పెద్దఎత్తున లేఅవుట్‌లు వెలిశాయి.జాతీయ రహదారి సమీపంలోని గ్రామాల్లో ఎకరా భూమి రూ.3 నుంచి రూ.8 కోట్లకు విక్రయిస్తున్నారు.అక్రమ లేఅవుట్‌లు సైతం పెద్ద సంఖ్యలో ఉన్నాయి.ఏలూరు దెందులూరు,చోదిమెళ్ల,కొత్తూరు పోణంగి,శ్రీపర్రు,గోపన్నపాలెం,తదితర ప్రాంతాల్లో పంచాయితీల స్థలాలు ఆక్రమణకు గురువుతున్నాయి.ఆస్తుల వివరాలు పక్కాగా తెలితే రక్షించడానికి అవకాశం ఉంటుంది

**తప్పుడు రిజిస్ట్రేషన్లతో విక్రయాలు**

పంచాయితీ పరిధిలో వేసిన లేఔట్లలో పది శాతం స్థలాన్ని సామాజిక అవసరాలకు పంచాయితీ పేరున రిజిస్ట్రేషన్ చేసి అప్పగించాలి.ఇలా జిల్లాలో పంచాయితీలకు రావలసిన స్థలాలు చాలా ఉన్నాయి.వీటన్నిటి విలువ కలిపితే రూ.కోట్లలో ఉంటుంది. కొందరు స్తరాస్తి వ్యాపారులు తొలుత సామాజిక అవసరాలకు స్థలాలు కేటాయించినట్లు పైకి చూపి క్షేత్రస్తాయిలో మాత్రం వదలంలేదు.కొందరు కొంతకాలం తర్వాత ఆ స్థలాల్లో సైతం కట్టడాలు నిర్మిస్తున్నార.తప్పుడు రిజిస్ట్రేషన్లు చేసి విక్రయిస్తున్నారు.ఈ అక్రమాలకు అడ్డుకట్టవేయాల్సి ఉంది.పంచాయితీల ఆస్తులను గుర్తించి కాపాడటానికి ఈ ప్రక్రియ నిర్వహిస్తున్నామని,ఆక్రమణకు గురైన పంచాయితీ ఆస్తులను స్వాధీనం చేసుకుంటామని జిల్లా పంచాయితీ అధికారులు చెబుతున్నారు.

# భారతీయ సంస్కృతిలో అమూల్య వరం యోగా

కేంద్ర కారాగారంలో ఘనంగా యోగాంధ్ర లో పాల్గొన్న మంత్రి కందుల దుర్గేష్, కలెక్టర్ కీర్తి చేకూరి, ఉన్నతాధికారులు







**రాజమహేంద్రవరం, పెన్ పవర్, జూన్ 8:**భారతదేశానికి వేల సంవత్సరాల క్రితం లభించిన అమూల్యమైన ఆధ్యాత్మిక, శారీరక సంపద యోగా అని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న 'యోగాంధ్ర--2026' సోమవారం స్థానిక కేంద్ర కారాగారంలో సామూహిక యోగా కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి కందుల దుర్గేష్ యోగా శిక్షకుల ఆధ్వర్యంలో నిర్వహించిన యోగాసనాల్లో అధికారులు పాల్గొన్నారు. అనంతరం ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ప్రదర్శన స్టాళ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ, యోగా వ్యాయామ విధానం కాదని, సంపూర్ణ జీవన విధానమన్నారు. నిత్య జీవితంలో యోగాను భాగస్వామ్యం చేసుకోవడం ద్వారా శారీరక దృఢత్వం, మానసిక ప్రశాంతత, క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం పెంపొందుతా యన్నారు. జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి మాట్లాడుతూ, నేటి పోటీ ప్రపంచంలో ఇతరులను జయించ డం కంటే మనల్ని మనం జయించుకోవడం గొప్ప విజయమని, అందుకు యోగా, ధ్యానం ఉపకరిస్తాయన్నారు. జాయింట్ కలెక్టర్ వై. మేఘా స్వరూప్ మాట్లాడుతూ,12వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా వ్యాప్తంగా సామూహిక యోగా, శిక్షణ శిబిరాలు, అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు.

ఖైదీలలో యోగాపై ఆసక్తి చూపే వారిని గుర్తించి పోటీలకు పంపిస్తామన్నారు. ప్రభుత్వ ఉద్యోగులు కూడా యోగాను అలవాటు చేసుకోవాలన్నారు. నగర పాలక సంస్థ కమిషనర్ రాహుల్ మీనా మాట్లాడుతూ, ప్రతిరోజూ యోగాసనాలు, ప్రాణాయామం సాధన చేయడం ద్వారా ఏకాగ్రత, మానసిక ప్రశాంతత మెరుగుపడ తాయన్నారు. సెంట్రల్ జైలు ఎస్పీ ఎస్. రాహుల్ మాట్లాడుతూ, ఖైదీలలో కోపం, నిరాశ, మానసిక ఒత్తిడిని తగ్గించి వారిలో సానుకూల దృక్పథాన్ని పెంపొందించేందుకు యోగాను అమలు చేస్తున్నామన్నారు. ఖైదీలను యోగా శిక్షకులుగా తీర్చిదిద్దు తున్నామని, ఇప్పటికే 30 మంది ఖైదీలు మారినట్లు వెల్లడించారు. గత ఏడాది సెంట్రల్ జైలు గిన్నిస్ వరల్డ్ రికార్డులో స్థానం సంపాదించిందని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే బత్తుల బలరామ కృష్ణ, సమన్వయ అధికారి డా. విజయ కుమారి, జిల్లా అధికారులు, కారాగార శాఖ అధికారులు, సిబ్బంది, ఖైదీలు యోగాసనాలు వేశారు.

# రాజీ కుదరకే... నా. ..... ఈ... కేసులు....??? లేక కక్ష సాధింపా....???

**25 కింటాళ్ళ బియ్యం పట్టివేత కేసు...??? గతదాడి పై పలు అనుమానాలు...???**

**గోకవరం పెన్ పవర్ జూన్ 08:--** మండలంలో సుమారు 36 రేషన్ షాప్ లు ఉన్న మూడు నెలల వ్యవధిలో తిరుమలాయపాలెం లోనే రెండు పర్యాయాలు అధికారులు దాడి చేయడం పలు అనుమానాలకు తావిస్తోందిని ఇది ఈ దాడులు కేవలం అధికారులకు షాప్ నిర్వాహకులకు రాజీ కుదరకపోవడంతోనే దాడులు నిర్వహిస్తున్నారా అని అనుమానాలతో గ్రామంలో పలువురు పలు రకాలుగా చర్చించు కుంటున్నారు. గత నాలుగు రోజుల క్రితం గోకవరం మండలం తిరుమలయపాలెం గ్రామంలో మండల సివిల్ సప్లై అధికారిని మరియు గ్రామ రెవెన్యూ అధికారి ఒక షాప్ పై దాడి చేసి సుమారు 49 బస్తాల (25 కింటాళ్ళ) రేషన్ బియ్యం నిలవాలని పట్టుకున్నారు. ఈ దాడి వెనక కుట్రకోణం ఏమైనా దాగి ఉందా అనే అనుమానాలు కలగక మానవు గతంలో సుమారు రెండు మూడు నెలల వ్యవధిలో 50 బస్తాల రేషన్ బియ్యాన్ని ఇదే గ్రామంలో మండల స్థాయి ఉన్నతాధికారి పట్టుకున్నట్లు తెలుస్తుంది అప్పట్లో మండల స్థాయిలో ఇద్దరు అధికారులు మధ్య నువ్వా నేనా అనే విధంగా వారం రోజులు ఎవరిది పైచేయ్యి అనే విధంగా ఈ పద్యపు హైడ్రామా కూడా నడిచింది. ఈ హైడ్రామా కాస్త చినుకు చినుకు గాలి వానై అప్పట్లో ఒకచిరుద్యోగిపై పోలీస్ కేసు నమోదుకు రంగం సిద్ధం చేసినట్లు తదుపరి ఉన్నతాధికారులు ఇక్కడ ఇరువురిని మండలస్థాయి అధికారులను మందలించడంతో రాజీ పడ్డట్టు పుకార్ల షికార్లు బహటంగానే చేశాయి. ఇదిలా ఉండగా మండలంలో సుమారు 36 వరకు రేషన్ షాప్ లు ఉన్న కేవలం తిరుమలాయపాలెం రేషన్ షాపులను మాత్రమే టార్గెట్ చేయడం పై ఏదైనా కుట్ర దాగి ఉందా అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. అధికారులు చిత్తశుద్ధిగా పనిచేస్తే మండలంలో సుమారు 75% రేషన్ షాపులపై కేసులు నమోదు చేసే అవకాశాలు ఉండొచ్చని కాని ఏ ఒక్క రేషన్ షాప్ మీద దృష్టి పెట్టకపోగా తిరుమలాయపాలెం షాపుల మీదే ఇంత టార్గెట్ పెట్టడం వెనక ఆ గ్రామంలో ఆంధ్రప్రదేశ్ రేషన్ డీలర్ల అసోసియేషన్ తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షుడు ఉండడం ఆ అధ్యక్షుడు కూడా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సానుభూతిపరుడు అవ్వడంతో తనను తొలగించి అధికార పార్టీకి చెందిన మరో అదే సామాజివర్గానికి చెందిన ఒక యువకుడిని జిల్లా అధ్యక్షుడిగా నియమించడానికి ఆ యువకుడు అధికారులపై ఒత్తిడి తీసుకు వస్తున్న..రా....? అనే షికారులు మండలం లో షికార్లు చేస్తున్నాయి, ఇదిలా ఉండగా మండలంలో గత



ఆరు నెలల పరిధిలో ఏ ఒక్క రేషన్ షాపును అధికారులు ఆకస్మిక తనిఖీలు చేసిన సందర్భాలు కనిపించలేదని ఒకవేళ నిజంగా అధికారులు తనిఖీచేసి ఉంటే నూటికి నూరు శాతం సక్రమంగా నిర్వహిస్తున్నారా అంటూ నిర్వహించక పోతే ఎందుకు బయటకు రావట్లేదనేది కూడా జిల్లా ఉన్నతాధికారులు తేల్చాల్సి ఉంది. ఏది ఏమైనా గోకవరంలో ఒకే గ్రామంలో మూడు నెలల వ్యవధిలో ఇలా తనిఖీలు చేస్తున్నారంటే ఉన్నా రేషన్ షాపుల పైన కూడా విజిలెన్స్ అధికారులు దృష్టి సారించాల్సిందే అని పలువురు కోరుతున్నారు.

# గోదావరి పుష్కరాలకు వసతి ప్రణాళిక సిద్ధం చేయాలి

**కలెక్టర్ కీర్తి చేకూరి**

**రాజమహేంద్రవరం, పెన్ పవర్, జూన్ 8** :గోదావరి పుష్కరాలు--2027 సందర్భంగా జిల్లాకు భారీ సంఖ్యలో వచ్చే భక్తులు, అధికారులు, సేవా సిబ్బందికి అవసరమైన వసతి సౌకర్యాల కల్పన కోసం సమగ్ర ప్రణాళికను ముందస్తుగా సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి అధికారులను ఆదేశించారు.

బొమ్మూరులోని కలెక్టరేట్‌లో సోమవారం తహసీల్దార్లు, వివిధ శాఖల అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆమె మాట్లాడారు. జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేటు భవనాలు, పాఠశాలలు, కళాశాలలు, కళ్యాణ మండపాలు, సత్రాలు, కమ్యూనిటీ హాళ్లు, ఖాళీ స్థలాలు తదితర వసతి కేంద్రాలను గుర్తించి వాటి సామర్థ్యం, మౌలిక సదుపాయాలు, రవాణా సౌకర్యాలపై సమగ్ర సమాచారం సేకరించాలని సూచించారు. ఘాట్లకు 500 మీటర్లు, ఒక కిలోమీటర్, రెండు కిలోమీటర్ల పరిధిలో ఉన్న భవనాలు, వసతి కేంద్రాలు, ఖాళీ స్థలాలు, పార్కింగ్ ప్రాంతాల వివరాలను సిద్ధం చేయాలని ఆదేశించారు. జిల్లాకు చేరుకునే భక్తులు, వాహనాల సంఖ్యపై అంచనాలు రూపొందించి, వాటి ఆధారంగా వసతి అవసరాలను విశ్లేషించాలన్నారు. నగరంతో పాటు గ్రామీణ ప్రాంతాల్లోనూ వసతి సౌకర్యాల కల్పనపై దృష్టి సారించాలని కలెక్టర్ సూచించారు. పుష్కర ఘాట్లకు ఐదు కిలోమీటర్ల




పరిధిలో ఉన్న వసతి కేంద్రాలు, సామర్థ్యం, పార్కింగ్ సౌకర్యాల వివరాలతో సమగ్ర డేటాబేస్ రూపొందించాలని ఆదేశించారు.

ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ వై. మేఘా స్వరూప్, మున్సిపల్ కమిషనర్ రాహుల్ మీనా, జిల్లా రెవెన్యూ అధికారి భాస్కర్ రెడ్డి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

01
ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో
క్లాసిఫైడ్ యాడ్స్
కేవలం
యాడ్ 100/-కే
' ఐదు రోజులకు '
'4 సెం.మీ 4 సెం.మీ'
'మరిన్ని వివరాలకు సంప్రదించండి '
93948 55244
షరతులు వర్తిస్తాయి

# పెదపాడు శాఖా గ్రంథాలయంలో ముగిసిన వేసవి విజ్ఞాన శిబిరం



**ఏలూరు జూన్ 8 పెన్ పవర్ :** పెదపాడు శాఖా గ్రంథాలయం నందు 40 రోజుల పాటు నిర్వహించిన వేసవి విజ్ఞాన శిబిరం సమ్మర్ క్యాంపు శిబిరాలు సోమవారంతో ముగిశాయి. ఈ సందర్భంగా బహుమతుల ప్రధాన ఉత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎం.పీ.పీ ప్రభాకర్, పాఠశాల హెచ్.ఎం అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పెదపాడు పంచాయతీ అభివృద్ధి అధికారి భవాని, శ్రీకృష్ణా గురుకులం పాఠశాల హెచ్.ఎం రామాల బెంజిమెన్ పాల్గొన్నారు. అతిథులు మాట్లాడుతూ ప్రతి గ్రామంలో గ్రంథాలయాలు ఎక్కడ ఉన్నాయో తెలుసుకుని వాటి దగ్గరకు పిల్లలను తీసుకువెళ్లడం అలవాటు చేయాలని తల్లిదండ్రులకు తెలియజేసినారు. సెలవులు, వస్తే పార్కులకు,సినిమాలకు,టీవీ, ఫోన్ లకు పిల్లలు అంకితం కాకుండా గ్రంథాలయానికి వెళ్లేలా అలవాటు చేయాలన్నారు. వేసవి శిక్షణ తరగతుల్లో చిన్నారులు అత్యధిక సంఖ్యలో పాల్గొనడం. డ్రాయింగ్,వాలీబాల్, స్కిప్పింగ్ ,షటిల్ బ్యాట్మెంట్,క్యారమ్స్, చెస్,లూడో,జనరల్ నాలెడ్జ్ పై క్విజ్, పుస్తక పఠనం,కథలు చెప్పడం,కథలు చదివించడం,డిబేట్, వ్యాసరచనలు మొదలగు శిక్షణ తరగతులలో నేర్చుకోవడం గర్వించదగ్గ విషయమని కొనియాడారు.గ్రంథాలయం అంటే జ్ఞానమని,పుస్తకం చదివితే విజ్ఞానం వస్తుందని తెలిపారు. వేసవి విజ్ఞాన శిబిరంలో విద్యార్థిని, విద్యార్థులు పాల్గొని అనేక అంశాలను తెలుసుకోవడం గర్వించదగ్గ విషయమన్నారు. ఈ వేసవి శిక్షణ శిబిరంలో పాల్గొని వివిధ రకాల పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులు, పాల్గొనిన ప్రతి ఒక్కరికి ప్రోత్సాహకర బహుమతులు అతిధులచే అందజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో గ్రంధాలయ సిబ్బంది, పాఠకులు,50 మంది విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమము గ్రంథాలయాధికారి దుగ్గిపోగు జాన్ బాబు పర్యవేక్షణలోజరిగినది. ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేసిన అతిధులకు, ముఖ్య అతిధులకు విద్యార్థిని, విద్యార్థులకు కృతజ్ఞతలు తెలియజేసినారు. అనంతరము విద్యార్థులు, అతిధులతో జాతీయగీతం పాడించి వేసవి విజ్ఞాన శిబిరం ముగింపు చేశారు. పాల్గొనిన ప్రతి ఒక్కరికి స్వీట్స్, డ్రింక్స్ పంపిణీ చేశారు.

## సామూహిక విత్తన గుళికలు తయారీ కార్యక్రమం



**ఏలూరు జూన్ 8 పెన్ పవర్ :** లింగపాలెం మండలం మఠంగూడెం, యడవల్లి, గ్రామాల్లో సోమవారం రైతులు చేత ప్రకృతి వ్యవసాయ విధానంలో సామూహికంగా విత్తన గుళికలు (సీడ్ పెలెటైజేషన్) తయారీ కార్యక్రమం నిర్వహించారు.

ప్రకృతి వ్యవసాయ జిల్లా ప్రాజెక్టు మేనేజరు బి.వెంకటేష్ ఆదేశాలు మేరకు డివిజనల్ ఇన్చార్జి ఎన్ఎఫ్ఏ షేక్ రియాజ్ మాట్లాడుతూ ప్రస్తుత ఎల్నినో ప్రభావంతో అధిక ఉష్ణోగ్రతలు, వర్షాలు అనిశ్చిత పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని రైతులు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.నవధాన్యాల సాగులో విత్తనాలు పాడవకుండా ఉండేందుకు విత్తన గుళికలు తయారు చేసి పొలాల్లో వెదజల్లాలని తెలిపారు. ఈ విత్తన గుళికలు సుమారు ఆరునెలలు వరకు సురక్షితంగా నిల్వఉండటమే కాకుండా, అనుకూల పరిస్థితులు వచ్చినప్పుడు మెరుగైన మొలకలను అందిస్తాయని వివరించారు. రైతులు 30 రకాలు వరకు నవధాన్యాలు విత్తనాలను పచ్చిరొట్ట ఎరువుగా సాగు చేసి భూసారాన్ని పెంచుకోవచ్చని తెలిపారు. ఈ విధానం ద్వారా భూమి ఆరోగ్యం మెరుగు పడుతుందని రైతులకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో ఎఫ్ఎమ్టీ అగస్టీన్, గ్రామ రైతులు, స్థానిక ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టరేటు పీజీ ఆర్ ఎస్ లో బిజెపి జనతా వారధి వినతి పత్రం



**రాజమహేంద్రవరం ,పెన్ పవర్, జూన్ 8**

భారతీయ జనతా పార్టీ నిర్వహిస్తున్న జనతా వారధి లో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా గీత కులాల స్థితిగతులను అధ్యయనం చేయడం జరిగింది. గీత కులాల సంఘాలు, సొసైటీలు,మేధావులు, వృత్తిదారులతో నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో వచ్చిన సూచనలు, అభిప్రాయాల ఆధారంగా వినతిని జిల్లా కలెక్టర్ కి పీజీ ఆర్ ఎస్ లో అందించారు.

గీత కార్మికుల వృత్తిని కాపాడుతూ, నీరా పరిశ్రమ అభివృద్ధికి ప్రత్యేక బోర్డు ఏర్పాటు చేసి నీరా ఆధారిత ఉత్పత్తులకు మార్కెటింగ్, బ్రాండింగ్ ప్రోత్సాహకం కల్పించాలని కోరారు. తాడి చెట్ల పెంపకాన్ని ప్రోత్సహించి పర్యావరణహితంగా ఆంధ్రప్రదేశ్ సముద్ర తీర ప్రాంతాలలో "పామ్ గ్రీన్ వాల్" ప్రాజెక్ట్ అమలు చేసి పరిశ్రమలు, కర్మాగారాలను ఈ ప్రాజెక్టులో భాగస్వామ్యం చేయాలని కోరారు. తాటి ఆధారిత బయో డీజిల్, హార్టికల్చర్ ఆయుష్ ఫుడ్ ప్రాసెసింగ్ వంటి పరిశ్రమల స్థాపనకు ప్రత్యేక ప్రోత్సాహకాలు అందిస్తూ గీత కులాల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేయాలని కోరారు .గీత కులాల ఆది పురుషుడిగా భావించే కౌండిన్య మహర్షి జయంతిని అధికారికంగా నిర్వహించి రాష్ట్రస్థాయి గుర్తింపుని ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో జనతా వారధి జిల్లా కన్వీనర్ ఎమ్మెస్సార్ కే రాజు కో కన్వీనర్ బండి సత్యప్రసాద్, ఓబిసి మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు కాలేపు సత్య సాయిరాం, మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్.వి.బి.ఎన్.ఆచారి, కల్లు గీత కార్మిక సంఘ నాయకులు కె.గోవిందు,అంగర గనిరాజు, అత్తిలి పోశేశ్వర రావు, సిధాని వెంకట్, పోలవరపు రాము, తదితరులు పాల్గొన్నారు

## కూటమి పార్టీల క్యాడర్‌లో ఐక్యతా స్ఫూర్తి నింపడపై ఫోకస్



**-ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు,**

**ఏలూరు జూన్ 8 పెన్ పవర్ :** కూటమి పార్టీల క్యాడర్‌లో ఐక్యతా స్ఫూర్తి నింపడపైనే తాము ఫోకస్ అంతా పెట్టామని టిడిపి జోనల్ కో-ఆర్డినేటర్, మాజీ మంత్రి, చిలకలూరిపేట ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు, జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి స్పష్టం చేశారు. నరసాపురం, ఏలూరు, రాజమహేంద్రవరం పార్లమెంట్ నియోజకవర్గాల తెలుగుదేశం పార్టీ జోనల్ కో-ఆర్డినేటర్‌గా నియమితులైన అనంతరం తొలిసారి ఏలూరుకు విచ్చేసిన ప్రత్తిపాటికి ఘన స్వాగతం లభించింది. స్థానిక పవర్ పేటలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద ఆయనకు ఘన స్వాగతం పలికిన ఎమ్మెల్యే బడేటి చంటి అనంతరం జిల్లాస్థాయిలో పార్టీ పటిష్టత, కూటమి ఐక్యతాంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. ఈ సందర్భంగా నిర్వహించిన మీడియా భేటీలో టిడిపి జోనల్ కో-ఆర్డినేటర్ ప్రత్తిపాటి మాట్లాడుతూ కూటమి పార్టీల మధ్య సమన్వయం, సర్దుబాటే తమ ప్రధాన ఎజెండా అని వివరించారు. అందర్నీ ఒక్కత్రాటిపైకి తీసుకురానున్నట్లు ఆయన వెల్లడించారు. ఇదేసమయంలో అంతర్గత విభేదాలను పక్కన పెట్టి కూటమి ప్రభుత్వం అమలు చేస్తోన్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై వైసిపి చేస్తోన్న విష ప్రచారాన్ని బలంగా తిప్పికొట్టాలని కూటమి శ్రేణులకు ఆయన పిలుపునిచ్చారు.ఎమ్మెల్యే బడేటి చంటిమాట్లాడుతూ టిడిపి అధిష్టానానికి, క్షేత్రస్థాయి కార్యకర్తలకు మధ్య ప్రధాన సంధానకర్తగా వ్యవహరిస్తూ ప్రాంతీయ సమన్వయకర్త పుల్లారావు తన అనుభవంతో తమకు సలహాలు, సూచనలు అందించాలని, అలాగే పార్టీ కోసం కష్టించిన వారికి న్యాయం చేసేలా అధిష్టానం దృష్టికి తమ ఆలోచనలను కూడా తీసుకెళ్ళాలని ఎమ్మెల్యే బడేటి చంటి అభిలాషించారు.రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి గెలుపే లక్ష్యంగా అటు ప్రజలు, ఇటు కూటమి నేతలు అందరూ కలిసి కట్టుగా పనిచేయాల్సిన సందర్భాన్ని, అవసరాన్ని విస్తృతంగా ప్రచారం చేయనున్నట్లు ఆయన వెల్లడించారు. కార్యక్రమంలో రాష్ట్ర మాలల ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ దాసరి ఆంజనేయులు, ఈడా చైర్మన్ పెద్దిబోయిన శివప్రసాద్, పార్టీ నగర అధ్యక్షులు చోడే వెంకటరత్నం, కార్యదర్శి రెడ్డి నాగరాజు, మాజీ డిప్యూటి మేయర్ పప్పు ఉమా, నాయకులు ఆర్ఎన్ఆర్ నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల అపూర్వ కలయిక



**జీలుగుమిల్లి, పెన్ పవర్, జూన్ 8;**జీలుగుమిల్లి మండలం లక్ష్మీపురం గ్రామంలో 23 సంవత్సరాల తర్వాత 7వ తరగతి చదివిన పూర్వ విద్యార్థులు అపూర్వ సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఒకే వేదికపై కలుసుకున్న పూర్వ విద్యార్థులు చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ ఆనందం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో తమకు విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులు రాజు, చిరంజీవి, సునీతలను ఘనంగా సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. గురువులు మాట్లాడుతూ తమ వద్ద చదివిన విద్యార్థులు నేడు వివిధ రంగాల్లో ఉన్నత స్థానాలకు చేరుకోవడం గర్వకారణమని పేర్కొన్నారు.

పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ పాఠశాల, ఉపాధ్యాయులు తమ జీవితాలకు మార్గదర్శకులయ్యారని తెలిపారు. స్నేహబంధాలను గుర్తు చేసుకుంటూ మధుర అనుభవాలను పరస్పరం పంచుకున్నారు. పాఠశాల ఆవరణలో మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు తమ వంతు బాధ్యతను చాటిచెప్పారు. తమను ప్రయోజకులుగా తీర్చిదిద్దిన పాఠశాల, గురువులకు ఎల్లప్పుడూ రుణపడి ఉంటామని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో బందేల మహేష్, గుర్రాల శ్రీను, నాదెండ్ల వెంకటేశ్వరరావు, దారా మనోజ్ కుమార్, వేణు, నాగరాజు, మధు, రామకృష్ణ, దుర్గాచరణి, కోకిల, స్వప్న, సుజాత, పుష్ప, వాణి, నాగలక్ష్మి తదితర పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

## నేరాలకు కళ్లెంవేసేందుకు డ్రోన్‌లతో నిఘా



**ఏలూరు జూన్ 8 పెన్ పవర్ :** నేరాలను కట్టడిచేసేందుకు,అసాంఘిక కార్యకలాపాలకు అడ్డు కట్ట వేసేందుకు నిషేదిత మత్తుపదార్ధాల వినియోగాన్ని నిర్మూలించేందుకు ఏలూరు నగర శివారు పోణంగి వైఎస్సార్ కాలనీ ప్రాంతంలో గ్రామీణ పోలీసులు ఆదివారం డ్రోన్ కెమెరాలతో నిఘాపెట్టారు.ఆ ప్రాంతాన్ని నిశితంగా గాలించారు.అనుమానితులను అదుపులోకి తీసుకుని విచారించారు.ఒకటో పట్టణ సి.ఐ రామకృష్ణ,గ్రామీణ వెంకటేశ్వర రావు పర్యవేక్షించారు.

## ఏలూరు సెక్టార్ పరిధిలో అంగన్ వాడీ కేంద్రాల నిర్వహణ అస్తవ్యస్తం





**ఏలూరు జూన్ 8 పెన్ పవర్ :** మాతాశిశు సంక్షేమశాఖ ఏలూరు సెక్టార్ పరిధిలోని శ్రీపర్రు గ్రామంలో అంగన్ వాడీకేంద్రాల నిర్వహణ తీరు అస్తవ్యస్తంగా మారింది.శ్రీపర్రు గ్రామంలో 4 అంగన్ వాడీ కేంద్రాలు ఉన్నాయి. శ్రీపర్రు 118వ నెంబర్ అంగన్ వాడీ కేంద్రం ఎదురుగా పంచాయితీ సిబ్బంది నెలల తరబడి మురికి కాలువలు శుభ్రపరచక పోవడంతో మురుగు పేరుకుపోయి కేంద్రంలో చిన్నారులు అస్వస్థతకు గురవుతున్నారు. ఈ కేంద్రంలో 20 మంది వరకు చిన్నారులు ఉన్నారు.ఈ సెంటర్‌లో రెండు కేంద్రాలను నిర్వహిస్తున్నారు.బాలింతలు,గర్భిణీ స్త్రీలు పోషక ఆహారం తీసుకోవడానికి వచ్చే మహిళలు పరిసరాల అపరిశుభ్రతతో ఇబ్బందులకు గురవుతున్నారు.ఈ కేంద్రంలో రెండు సెంటర్ల కు కలిపి ఇద్దరు టీచర్లు,ఇద్దరు ఆయాలు విధులు నిర్వహిస్తున్నారు.సెంటర్‌లో టాయిలెట్ కిచెన్ రూం పక్కన ఉంది.దీని వల్ల అనారోగ్య సమస్యలు తలెత్తే అవకాశం ఉందినిధులుపోసి లక్ష్యం నీరుగార్చి : ఈ సెంటర్‌లో రెండు కేంద్రాలు కలిపి నిర్వహిస్తోన్న పోషణ్ వాటిక అంగన్‌వాడీ కార్యకర్త,సహాయకురాలు నిర్వహణ లేమి కారణంగా ఎండిపోయింది.దీంతో అంగన్ వాడీ కేంద్రాల్లోని చిన్నారులు,బాలింతలు గర్భిణులకు పోషకాహారం అందించాలన్న ఏర్పాటు చేసిన వాటిక నిర్వహణ అధ్వానంగా మారింది.బయట నుండి కొనుగోలు చేసిన కూరగాయలు,ఆకు కూరలనే తీసుకోచ్చి కేంద్రాల్లో వినియోగిస్తున్నారు.ప్రభుత్వం సక్షం అంగన్‌వాడీ పోషణ్ 2.0 పథకం ద్వారా రూ.10వేలు వంతున నిధులు విడుదల చేసింది.వాటిక ఎండిపోవడంతో అమలయ్యే మెనూ ఆకు కూరలు,ఆకు కూరలు పండించాల్సి ఉంది.ఇలా పండించిన వాటిని పిల్లలకు వడ్డించాల్సి ఉంది.మిగిలిన వాటిని గర్భిణులు, బాలింతలకు పంపిణీ చేయాలి.ఆ విధంగా పోషణ్ వాటిక నిర్వహణ లేదు.పర్యవేక్షణ అధికారులు చర్యలు తీసుకుని వాటికల నిర్వహణ మెరుగుపర్చాలని చిన్నారుల తల్లితండ్రులు,బాలింతలు,గర్భిణులు కోరుతున్నారు.

## చంద్రబాబు వెన్నుపోటుకు రెండేళ్లు....




**శంకవరం పెన్ పవర్ 08 జూన్ :-** కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం ఏలేశ్వరం ఎన్ కన్వెన్షన్ హాల్లో వైసీపీ నాయకుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది ఈ కార్యక్రమం కీ ముద్రగడ గిరి బాబు అధ్యక్షుడు గా, హాజరై అయ్యారు. ఈ కార్యక్రమం లో భరత్ మాట్లాదతూ అబధపు హామీలతో ప్రజలను మోసం చేసి పరిపాలన చేస్తున్నారని తెలిపారు నాలుగు మండలాల కన్వీనర్స్, వైస్సార్ సీపీ నాయకులు పాల్గొన్నారు

# ,ఇండోర్ స్టేడియం శంకుస్థాపన పై కమిషనర్‌తో ఎమ్మెల్యే ఆదిరెడ్డి, ఎమ్మెల్సీ సోము చర్చ



**రాజమహేంద్రవరం, పెన్ పవర్, జూన్ 8 :**నగర అభివృద్ధి పనులు, పెండింగ్ ప్రాజెక్టుల పురోగతిపై ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్, ఎమ్మెల్సీ సోము వీర్రాజు, కూటమి నాయకులు నగర పాలక సంస్థ కమిషనర్ రాహుల్ మీనాను సోమవారం కలిసి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా తారకరామనగర్ ప్రాంతంలో ప్రధాన డ్రైనేజీ సమస్యపై చర్చించారు. మేజర్ డ్రైన్ పనుల్లో సంబంధిత శాఖల మధ్య సమన్వయం అవసరమని సూచించారు. నేషనల్ హైవే అథారిటీ, ఓఎన్‌జీసీ, మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు సహకారంతో ఈ ప్రాజెక్టును పూర్తి చేయాలని అభిప్రాయపడ్డారు. రానున్న గోదావరి పుష్కరాలకు నగరంలో మౌలిక వసతుల అభివృద్ధి పనులు, నిధుల కేటాయింపులు, అమలు పై కమిషనర్‌తో సమీక్షించారు. . ఈ నెల 10వ తేదీన వీఎల్‌పురం ఇండోర్ స్టేడియం శంకుస్థాపన జరగనున్న నేపథ్యంలో ఏర్పాట్లపై చర్చించారు. నగరాభివృద్ధి పనులు , ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని నాయకులు అధికారులను కోరారు.

# జస్టిస్ బాల కృష్ణ కమిషన్ కి మాజీ ఎంపీ హర్షకుమార్ వినతి



**రాజమహేంద్రవరం, పెన్ పవర్, జూన్ 8 :**దళిత క్రైస్తవులకు ఎస్సి హోదా సమస్య పై మాజీ ఎంపీ హర్షకుమార్ దాదాపు 20 నిమిషాలు పాటు జస్టిస్ బాల కృష్ణ కమిషన్ తో సోమవారం భేటీ అయ్యారు. జాతీయస్థాయిలో దళిత క్రైస్తవ స్థితిగతులపై సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్ట్ కేజీ బాలకృష్ణ న్ కమిషన్ ను కేంద్ర ప్రభుత్వం నియమించిన సంగతి విధితమే. ఈ మేరకు కమిషన్ చైర్మన్ సభ్యులతో తో హర్ష కుమార్ దేశంలో దళిత క్రైస్తవ స్థితిగతులు 1950 రాష్ట్రపతి ఉత్తర్వులు , సవరణ తదితర అంశాలను పూర్తిస్థాయి లో వివరణ ఇచ్చారు.

కమిషన్ కు మూడు పేజీలతో కూడిన గత 50 సంవత్సరాల నుండి వచ్చిన మార్పులను హర్ష కుమార్ కమిషన్కు అందజేశారు.

దళిత క్రైస్తవులకి ఎస్సీ హోదా కల్పించాలంటూ కమిషన్ కు హర్ష కుమార్ వినతి పత్రం అందజేశారు.

# నగర పాలక సంస్థ పీజీఆర్ఎస్ లో 45 అర్జీలు




**రాజమహేంద్రవరం, పెన్ పెన్ పవర్ జూన్ 8**

ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వచ్చే అర్జీల పరిష్కారంలో ప్రజల సంతృప్తే లక్ష్యంగా దరఖాస్తులను పరిష్కరించాలని కమిషనర్ రాహుల్ మీనా అన్నారు. నగరపాలక సంస్థ కార్యాలయంలోని పీజీఆర్ఎస్ హాల్లో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక లో ప్రజల నుంచి అర్జీలు, ఫిర్యాదులు స్వీకరించారు. 45 అర్జీలు రాగా వీటిలో ఇంజనీరింగ్ కి 17, రెవెన్యూకి 3, టౌన్ ప్లానింగ్ కి 6, పబ్లిక్ హెల్త్ కి 2, వార్డు సచివాలయాలకు 16, అకౌంట్స్ విభాగానికి ఒకటి ఉన్నాయి. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం నగరపాలక కార్యాలయానికి వస్తారని, వారి అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించి, సమగ్ర సమాచారంతో నిర్దేశించిన గడువులోగా పరిష్కరించేలా అధికారులు దృష్టి పెట్టాలన్నారు. ఫిర్యాదుదారులతో అధికారులు నేరుగా మాట్లాడాలని, సమస్యకు నాణ్యమైన పరిష్కారం లభిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ ఎస్.వెంకటరమణ, సెక్రటరీ శైలజావల్లి, ఎస్ఈ రీటా, ఎంహెచ్ఓ వినూత్న, మేనేజర్ అబ్దుల్ మలిక్, రెవిన్యూ అధికారి సీహెచ్ శ్రీనివాసరావు, అన్ని విభాగాల అధికారులు పాల్గొన్నారు.

# కనీస పెన్షన్ పెంచాలని ఈపీఎఫ్ కార్యాలయం వద్ద ధర్నా




**రాజమహేంద్రవరం, పెన్ పవర్, జూన్ 8:** పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ సిఫారసుల మేరకు ఈపీఎఫ్ కనీస పెన్షన్ రూ.7500 పెంచాలని, లేనిచో ఉద్యమం తప్పదని ఐ.ఎఫ్.టి.యు. రాష్ట్ర ఉపాధ్యక్షులు జె.వెంకటేశ్వర్లు పిలుపు నిచ్చారు. కనీస పెన్షన్ పెంచాలని స్థానిక ఈపీఎఫ్ రీజినల్ కార్యాలయం వద్ద ఐ.ఎఫ్.టి.యు. అనుబంధ ఏపీ ప్రగతిశీల ఈపీఎఫ్ పెన్షనర్ల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సోమవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ సిఫారసులు, సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ట్రస్టీస్ సూచనలు, సుప్రీంకోర్టు సలహాల మేరకు ఈపీఎఫ్ కనీస పెన్షన్ రూ.7500 – పెంచాలన్నారు. కరువు భత్యానికి లింక్ చేయాలనీ, కుటుంబ సభ్యులకు వైద్య సదుపాయం కల్పించాలని ఐ.ఎఫ్.టి.యు రాష్ట్ర ఉపాధ్యక్షులు జె.వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. కార్మికులకు మోడీ ప్రభుత్వం తీవ్రమైన అన్యాయం చేస్తున్నదని విమర్శించారు. ఈపీఎఫ్ శాఖకి మూల నిధిగా కార్మికుల శ్రమ తో నిధులు సమకూర్తున్నాయని, వాటిపై వడ్డీ మొత్తాన్ని పెన్షన్ గా చెల్లించినా ఒక్కొక్కరికి 7500/- చెల్లించవచ్చని నివేదికలు చెబుతున్నాయన్నారు. ఆదానీ, అంబానీ లాంటి కార్పొరేట్లకు లక్షల కోట్ల రూపాయలు రాయితీలు చెల్లించే ఆర్.ఎస్.ఎస్., మోడీ–అమిత్ షా ల ప్రభుత్వం జాతీయ ఉత్పత్తికి మూలమైన కార్మికులకు పెన్షన్ చెల్లించక పోవడానికి సమాధానం చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. కార్మికులు పెన్షన్ కోసం ఉద్యమానికి సిద్ధం కావాలని విజ్ఞప్తి చేశారు. ముఖ్య అతిథి హైకోర్టు న్యాయవాది, పౌరహక్కుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎన్.శ్రీమన్నారాయణ మాట్లాడుతూ కార్మికుల భవిష్య నిధిపై పెత్తనం చెలాయిస్తున్న కేంద్ర ప్రభుత్వం కార్మికుల పెన్షన్ ఎందుకు పెంచదని ప్రశ్నించారు. 82 లక్షల మంది పైగా పెన్షనర్లు 25 కోట్ల పైగా ఉన్న ఈపీఎఫ్ఓ సభ్యులకు పెన్షన్ పెంపుదల ప్రభుత్వ బాధ్యతనీ, సాధించుకోవటం కార్మికుల హక్కని ఆయన అన్నారు.

ఐ.ఎఫ్.టి.యు. రాష్ట్ర సహాయ కార్యదర్శి , పెన్షనర్ల సంక్షేమ సంఘం గౌరవాధ్యక్షులు యు వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఎటువంటి చందా చెల్లించక పోయినా కొన్ని రాష్ట్ర ప్రభుత్వాలు 4, 5 వేల రూపాయలు పెన్షన్ చెల్లిస్తున్నాయన్నారు. సర్వీస్ కాలమంతా చందా చెల్లించి నప్పటికీ కేంద్ర ప్రభుత్వం వెయ్యి రూపాయలు మాత్రమే కనీస పెన్షన్ చెల్లించటం దుర్మార్గమని విమర్శించారు. ఈ ధర్నాకి అధ్యక్షత వహించిన ఐ.ఎఫ్.టి.యు. అనుబంధ ప్రగతిశీల ఈపీఎఫ్ పెన్షనర్ల సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి బి. సోమయ్య మాట్లాడుతూ వివిధ రంగాల్లో పెన్షన్ పొందుతున్న కార్మికులు, భవిష్యత్తులో పొందబోయే కార్మికులు ఈ ఉద్యమంలో పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు.

ధర్నా అనంతరం తమ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అసిస్టెంట్ పి.ఎఫ్. కమిషనర్ ఎం.కె. వెంకట్రావుకి అందజేశారు. వారు స్పందిస్తూ ఈ విజ్ఞప్తిని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని తెలియజేశారు .

ఈ కార్యక్రమానికి ఐ.ఎఫ్.టి.యు. జిల్లా ఉపాధ్యక్షులు పి.నాగేశ్వరావు, కోరాడ అప్పారావు, ఇ .గ్రీష్మ కుమార్, గెడ్డం రవీంద్రబాబు తదితరులు మద్దతు తెలియజేశారు. ఈ ధర్నాకి ఏలూరు, కొవ్వూరు, నిడదవోలు గౌరిపట్నం తదితర ప్రాంతాల నుంచి పెన్షనర్లు తరలి వచ్చారు. ఈ కార్యక్రమానికి ఐ.ఎఫ్.టి.యు అనుబంధ ప్రగతిశీల ఈపీఎఫ్ పెన్షనర్ల సంక్షేమ సంఘం అధ్యక్షులు కోసూరి నూకరాజు, ఉపాధ్యక్షులు కింతల చిట్టియ్య,బుద్ధా నాగేశ్వరరావు, కార్యదర్శులు బగాది రమణ, బుడుమూరు శ్రీనివాసరావు, కోశాధికారి కొంపంగి కృష్ణ, నాయకులు కె.దేవేందర్, కూన సన్యాసిరావు, సత్తిబాబు, మాతయ్య,శివ, శ్రీను,రైస్ మిల్ లక్ష్మణరావు, త్రినాథ్ ,లొట్టి గణేష్, జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.




# రానున్న వర్షాకాలంలో ముందస్తు ప్రణాళికలతో సిద్ధం కావాలి



**నగర పాలక ఆరోగ్య విభాగంతో ఎమ్మెల్యే ఆదిరెడ్డి సమీక్షా**

**రాజమహేంద్రవరం, పెన్ పవర్, జూన్ 8:**రానున్న వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని నగర ప్రజలకు ఇబ్బందులు కలగకుండా ముందస్తు ప్రణాళికలతో సిద్ధం కావాలని రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) నగర పాలక సంస్థ ఆరోగ్య విభాగాన్ని ఆదేశించారు. సోమవారం తిలక్ రోడ్డులోని తన కార్యాలయంలో మున్సిపల్ హెల్త్ ఆఫీసర్, ఆరోగ్య విభాగం అధికారులతో ఆయన సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ, రానున్న వర్షాకాలం లో నగరంలో నీరు నిలిచిపోకుండా డ్రైనేజీల పూడికతీత పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని స్పష్టం చేశారు.

వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా,లోతట్టు ప్రాంతాలు జలమయం కాకుండా ఆరోగ్య, పారిశుద్ధ్య విభాగం సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. డిసిల్టేషన్ టీమ్‌లు క్షేత్రస్థాయిలో చేస్తున్న పనులను అధికారులు నిరంతరం పర్యవేక్షించాలన్నారు. నగర పాలక సంస్థ యంత్రాంగం అప్రమత్తంగా, బాధ్యతా యుతంగా పనిచేయాలన్నారు. ఈ సమావేశంలో నగర పాలక సంస్థ ఆరోగ్య విభాగం అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# రైతులకు సమతుల్య ఎరువుల వినియోగం వల్ల నేల ఆరోగ్యం




**తాడేపల్లిగూడెం. పెన్ పవర్. జూన్ 08:**ఐసీఏఆర్–అటారి జోన్--ి పరిధిలోని కేవీకే, డా. వైఎస్సార్ హార్టికల్చరల్ యూనివర్సిటీ, వేంకటరామన్నగూడెం ఆధ్వర్యంలో కొవ్వలి గ్రామంలో ఖరీఫ్--2026 సీజన్‌ను దృష్టిలో ఉంచుకుని పై అవగాహన కార్యక్రమాన్ని సోమవారం న నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డా. కె. అర్చన, శాస్త్రవేత్త (వ్యవసాయ విస్తరణ) రైతులకు సమతుల్య ఎరువుల వినియోగం వల్ల నేల ఆరోగ్యం పరిరక్షించబడటంతో పాటు పంట దిగుబడులు మరియు నాణ్యత మెరుగుపడుతాయని వివరించారు. అలాగే నేల పరీక్షల ప్రాముఖ్యతను తెలియజేస్తూ, నేల పరీక్షల ఆధారంగా ఎరువులను వినియోగించడం ద్వారా ఖర్చులు తగ్గి, అధిక దిగుబడులు సాధించవచ్చని సూచించారు. గ్రీన్ మ్యాన్యూరింగ్ ద్వారా నేల సేంద్రియ కార్బన్ పెరిగి భూసారం మెరుగుపడుతుందని వివరించారు.

# ఆక్రమణలు తొలగించి ప్రజలు ప్రయాణ సౌకర్యానికి వెసులుబాటు కల్పించాలి



**తాడేపల్లిగూడెం. పెన్ పవర్. జూన్ 08.**మున్సిపల్ ఆఫీసు నందు జరుగుతున్న పీజిఆర్ఎస్ ప్రజా సమస్యల పరిష్కార వేదిక నందు భారతీయ జనతా పార్టీ తరఫున ఒక కంప్లైంట్ ఇవ్వడం జరిగింది అన్నారు. కళ్ళ డాక్టర్ రెడ్డి ఆస్పత్రికి వెళ్లే రోడ్డు మొదల్లో ఇరువైపులా ఆక్రములకు గురైన కారణంగా ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్న కారణంగా అనేకమార్లు మున్సిపల్ అధికారులకి వ్యక్తిగతంగా ఫిర్యాదు చేసినప్పటికీ స్పందించిన కారణంగా ఈ రోజున పి జి ఆర్ ఎస్ వేదికలో ఈ యొక్క కంప్లైంట్ ఇవ్వడం జరిగింది ఈ కంప్లైంట్ పై శ్రద్ధ పెట్టి తక్షణమే మున్సిపల్ టౌన్ ప్లానింగ్ అధికారులు స్పందించి ఇరువైపులా ఉన్నటువంటి ఆక్రమణలు తొలగించి ప్రజలు ప్రయాణ సౌకర్యానికి వెసులుబాటు కల్పించే విధంగా చేయాలని బిజెపి జిల్లా మీడియా కన్వీనర్ నరసాపురం శ్రీ నరిసే సోమేశ్వరరావు తెలిపారు ఈ కార్యక్రమములో స్థానిక ప్రజలు పాలుగొన్నారు.

# జిల్లా కలెక్టరేట్ పీజీఆర్ఎస్ లో 255 అర్జీలు



**రాజమహేంద్రవరం, పెన్ పవర్, జూన్ 8**

ప్రజల నుంచి స్వీకరించే అర్జీలను నమోదు చేసి ఎండార్స్‌మెంట్‌లు ఇవ్వడమే కాకుండా, వాటిని సకాలంలో పరిష్కరించి ప్రజల సంతృప్తి స్థాయిని పెంచడం ముఖ్యమని జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ (పీజీఆర్ఎస్) కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ వై. మేఘా స్వరూప్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు కె. భాగ్యలక్ష్మి, ఎం.ఆర్.ఆర్. ప్రేమ్ కుమార్ తదితర అధికారులతో కలిసి కలెక్టర్ అర్జీలు స్వీకరించారు.

ఈ సందర్భంగా మొత్తం 255 అర్జీలు అందినట్లు అధికారులు తెలిపారు. పి జి ఆర్ ఎస్ , రెవెన్యూ క్లినిక్ 255 అర్జీలు స్వీకరించారు. శాఖల వారీగా రెవెన్యూ (రెవెన్యూ క్లినిక్) విభాగానికి అత్యధికంగా 96 అర్జీలు అందగా, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖకు 58, పాఠశాల విద్య శాఖకు 28, హోం శాఖకు 16 అర్జీలు అందాయి. స్వర్ణగ్రామం -- స్వర్ణవార్డు కు 6, ఇంధన శాఖకు 6, పౌర సరఫరాల శాఖకు 5, జలవనరుల శాఖకు 4, మున్సిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖకు 4, గృహ నిర్మాణ శాఖకు 3, సాంఘిక సంక్షేమ శాఖకు 3, అటవీ శాఖకు 3, పశుసంవర్ధక శాఖకు 2, పరిశ్రమలు, వాణిజ్య శాఖకు 2 అర్జీలు అందాయి. వ్యవసాయ, ఉన్నత విద్య, మహిళా--శిశు సంక్షేమ, కార్మిక శాఖలకు ఒక్కొక్క అర్జీ చొప్పున స్వీకరించినట్లు వెల్లడించారు. ప్రజల నుంచి వచ్చిన ప్రతి అర్జీని ప్రజలు తమ సమస్యలను ప్రభుత్వ టోల్‌ఫ్రీ నంబర్ 1100 ద్వారా లేదా మీ సేవ కేంద్రాల ద్వారా నమోదు చేసుకోవచ్చని అధికారులు తెలిపారు. వెబ్‌సైట్ ద్వారా కూడా ఫిర్యాదులు, వినతులు సమర్పించవచ్చని పేర్కొన్నారు.

# కల్తీ పాల బాధిత చిన్నారులకు వైద్యం కొనసాగించాలి




- బాధిత చిన్నారుల కుటుంబాలను బెదిరిస్తున్న ఆసుపత్రి యాజమాన్యం
- మాజీ ఎంపీ మార్గాని భరత్ డిమాండ్

**రాజమహేంద్రవరం, పెన్ పవర్, జూన్ 8 :**నగరం లో జరిగిన కల్తీ పాల ఘటనలో ఆస్పత్రి పాలైన ఇద్దరు చిన్నారులు కోలుకునే వరకు వైద్యం కొనసాగించాలని, వైయస్సార్‌సీపీ జాతీయ అధికార ప్రతినిధి, మాజీ ఎంపీ మార్గాని భరత్ డిమాండ్ చేశారు. స్తానిక వైయస్సార్‌సీపీ కార్యాలయంలో ఆయన బాధిత కుటుంబాలతో కలిసి మీడియాతో మాట్లాడారు.

చిన్నారులను ఆస్పత్రి నుంచి డిశ్చార్జి చేస్తామని, ఉంచితే వైద్య ఖర్చులు ఆ కుటుంబాలే భరించాలని ఆస్పత్రి యాజమాన్యం ఒత్తిడి చేయడం దారుణమని మాజీ ఎంపీ మండిపడ్డారు. పాల కల్తీకి ప్రభుత్వ నిర్లక్ష్యమే కారణమని, ఘటన జరిగినప్పుడు భాదితులు కోలుకునే వరకు ప్రభుత్వమే ఉచితంగా వైద్యం అందిస్తుందని కలెక్టర్, మంత్రులు హామీ ఇచ్చారని గుర్తు చేశారు. ఆ మేరకు చిన్నారులకు వైద్యం కొనసాగించడంతో పాటు, గతంలో వారు చేసిన ఖర్చులను కూడా బాధిత కుటుంబాలకు రీయింబర్స్ చేయాలని మాజీ ఎంపీ మార్గాని భరత్ డిమాండ్ చేసారు. బాధితులు పేదవారని ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందన్నారు.

కల్తీ పాలు తాగి ఇప్పటివరకు 16 మంది చనిపోయారని, ఈ ఘటన జరిగి 4 నెలలు గడిచినా పాలలో ఏం కలిసిందని ఇంతవరకు ప్రభుత్వం ప్రకటించలేదన్నారు. ప్రభుత్వ వైద్య విభాగం, పోలీసులు కూడా 16 మంది మరణాలకు కారణం చెప్పడం లేదన్నారు. ఇంతమంది చనిపోయినా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు మృతుల కుటుంబాలను పరామర్శించ లేదని, ఈ దుర్ఘటనపై కనీసం సమీక్ష కూడా చేయలేదని విమర్శించారు. 5 నెలల చిన్నారి రుహానియా 4 నెలలుగా మృత్యువుతో పోరాడుతోందని, . రెయిన్‌బో ఆస్పత్రి సిబ్బంది ఇప్పుడు పాపను ఇంటికి తీసుకెళ్లాలని ఒత్తిడి చేస్తున్నా రన్నారు. తీసుకెళ్లక పోయినట్ట యితే వైద్య ఖర్చులు భరించాల్సి ఉంటుందని ఆస్పత్రి యాజమాన్యం బెదిరిస్తున్నా రన్నారు. ఇప్పటికే ఈ పాప వైద్యం కోసం తల్లిదండ్రులు సుమారు రూ.4 లక్షల వరకు ఖర్చు చేశారన్నారు. ఆ పేద కుటుంబానికి ఆర్థిక స్థోమత లేదన్నారు. వీరితోపాటు మరో రెండేళ్ల బాబు రిత్విక్‌ని కూడా తీసుకెళ్లాలని ఆస్పత్రి సిబ్బంది వేధిస్తున్నారన్నారు. ప్రభుత్వం ఇకపై వారికయ్యే వైద్య ఖర్చులు భరించదని చెబుతున్నారన్నారు. బాధితులు ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసుని కలిసినా తనకు సంబంధం లేదని, కలెక్టర్‌ని కలవాలని చెప్పి తప్పించుకుంటు న్నారన్నారు. తక్షణం చిన్నారు లిద్దరికీ ప్రభుత్వం వైద్యం కొనసాగించాలని వారు పూర్తిగా కోలుకునే వరకు ప్రభుత్వమే వైద్య ఖర్చులు భరించాలన్నారు. పిల్లల వైద్యానికి చేసిన ఖర్చు రీయింబర్స్ చేయాలని, చిన్నారులిద్దరికీ వైద్యం కోసం కొంత నగదును ఫిక్స్‌డ్ డిపాజిట్ చేయాలన్నారు. పిల్లలకు న్యాయం చేసేందుకు వైయస్సార్సీపీ పోరాడుతుందని, అవసరమైతే న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తామని మాజీ ఎంపీ మార్గాని భరత్ వివరించారు

## సరైన రైతుకు సరైన సమయంలో సరైన పరిమాణంలో ఎరువులు అందించటమే ఏపీ ఏఐఎంఎస్ లక్ష్యం






**పెన్ పవర్, ఉంగుటూరు, జూన్ 8**

రాష్ట్రవ్యాప్తంగా సోమవారం నుంచి ఏపీ ఏఐఎంఎస్ యాప్ ఆధారిత యూరియా, డీఏపీ ఎరువుల విక్రయ విధానం అమలులోకి వచ్చిందని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి షేక్ హబీబ్ భాషా తెలిపారు.

ఈ యాప్ పనితీరుపై ఎరువుల డీలర్లు, రైతు సేవా కేంద్రాల సిబ్బందికి అవగాహన కల్పించేందుకు ఉంగుటూరు రైతు సేవా కేంద్రంలో సోమవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయ అధికారి షేక్ హబీబ్ భాషా మాట్లాడుతూ, ఏపీ ఏఐఎంఎస్ యాప్ ద్వారా సాగు చేసే ప్రతి రైతుకు యూరియా, డీఏపీ ఎరువుల లభ్యతపై భరోసా కలుగుతుందన్నారు.

ఎరువుల విక్రయ ప్రక్రియ మరింత పారదర్శకంగా, సరళంగా సాగడంతో పాటు యూరియాను వ్యవసాయేతర అవసరాలకు మళ్లించడాన్ని అరికట్టేందుకు ఈ విధానం ఉపయోగపడుతుందని తెలిపారు. అలాగే ఎరువుల విక్రయాల నియంత్రణ, పర్యవేక్షణ మరింత సమర్థవంతంగా నిర్వహించేందుకు యాప్ దోహదపడుతుందన్నారు.

ఏపీ ఏఐఎంఎస్ యాప్ ద్వారా రైతుల వివరాల ఆధారంగా మాత్రమే ఎరువుల పంపిణీ జరుగుతుందని, సరైన రైతుకు సరైన సమయంలో సరైన పరిమాణంలో ఎరువులు అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. వ్యవసాయ సహాయకులు, వ్యవసాయ అధికారులు, ఎరువుల డీలర్లు సమన్వయంతో ఈ వ్యవస్థ పనిచేస్తుందని తెలిపారు. రైతులు తమ భూవివరాలు, సాగు వివరాలు సక్రమంగా నమోదై ఉన్నాయో లేదో పరిశీలించుకోవాలని సూచించారు.

కౌలు రైతులకు కూడా ఈ విధానం ద్వారా ఎరువులు అందజేయనున్నట్లు తెలిపారు. అలాగే వెబ్‌ల్యాండ్‌లో నమోదు కాని భూముల వివరాలను వ్యవసాయ అధికారుల లాగిన్ ద్వారా నమోదు చేసి ఆ భూములకు కూడా ఎరువులు అందించే అవకాశం కల్పించినట్లు వివరించారు. సాగు చేస్తున్న ప్రతి వ్యవసాయ భూమికి ఈ విధానంలో ఎరువులు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు.

ఖరీఫ్ పంట నమోదు వివరాల్లో అవసరమైన మార్పులు, చేర్పులు చేసుకునేందుకు రైతు సేవా కేంద్రాల సిబ్బందికి వెబ్ లాగిన్‌లో అవకాశం కల్పించినట్లు తెలిపారు. వ్యవసాయ సహాయకులు రైతుల డేటాను పరిశీలించి, తప్పిపోయిన సాగుదారుల వివరాలను సరిచేయాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో భీమడోలు వ్యవసాయ విభాగ సహాయ సంచాలకురాలు ఉషా రాజకుమారి, మండల వ్యవసాయ అధికారి డాక్టర్ ఎన్.ఎస్. ప్రవీణ్ కుమార్, ఎరువుల డీలర్లు, రైతు సేవా కేంద్రాల సిబ్బంది పాల్గొన్నారు.

## వృద్ధులకుఅండగా పేరిచర్ల ఫౌండేషన్..లయిన్ పేరిచర్ల మురళీ కృష్ణంరాజు..






**తాడేపల్లిగూడెం. పెన్ పవర్. జూన్ 08:**డైమండ్స్ లయన్స్ క్లబ్ వైస్ ప్రసిడెంట్ లయన్ చెన్నా రెడ్డి సతీష్ అధ్యక్షతన స్థానిక పడాల వృద్ధాశ్రమం లో పేరిచర్ల ఫౌండేషన్ సహకారం తో వృద్దులకు మధ్యాహ్నం భోజనం అందించారు కీశే శ్రీమతి వాడపల్లి ఉషారాణి జయంతి సందర్బంగా జరిగిన కార్యక్రమం లో డైమండ్స్ లయన్స్ క్లబ్ నాయకులు పాల్గొన్నారు. వృద్దులను పరామర్శించి వారిబాగోగులు తెలుసుకున్నారు ఆశ్రమం నిర్వహణ చాలాబాగుందని నిర్వాహకులనుఅభినందించారు డైమండ్స్ లయన్స్ సభ్యులు

పేరిచర్ల ఫౌండేషన్ సభ్యులు

ముఖ్యమైన రోజులు వృద్దులకు సహకారం అందిస్తూ వారికి శాశ్వత అన్నదానం కు రోజు వారి అన్నదానం కు సహకారం అందించడం అభినంద దాయకంఅని శ్రీమతి వాడపల్లి ఉషారాణి కుటుంబం సభ్యులు శాశ్వత అన్నదానం కు ?10.116/ప్రకటించారు. వేసవి తీవ్రతఎక్కువ గా ఉందని వృద్దులు జాగ్రత్తలు పాటించాలని విజ్ఞప్తి చేశారు. అలానే వృద్దులకు ఏ అవసరం కల్గిన లయన్స్ క్లబ్స్ సహకారం ఉంటుంది అన్నారు. ఈ కార్యక్రమం లో పేరిచర్ల ఫౌండేషన్ చైర్మన్ లయన్ పేరిచర్ల మురళీ కృష్ణంరాజు. కృష్ణ కాంత్ లియో వాడపల్లి మాధురి.

వాడపల్లి తేజ..లయన్ (సత్యనారాయణ.) వాడపల్లి ప్రసాద్ రాజు వాడపల్లి మురళీ కృష్ణ తదితరులు పాల్గొన్నారు...

## దేవీపట్నం మండలంలో పులి కదలికలు..

**అప్రమత్తంగా ఉండాలని అటవీ శాఖ సూచన**

**గంగవరం /దేవీపట్నం, పెన్ పవర్, జూన్ 8:** పోలవరం జిల్లా దేవీపట్నం మండలం నెలకోట పరిసర ప్రాంతాల్లో సంచరిస్తున్న పులిని అటవీ శాఖ అధికారులు, ప్రత్యేక "హనుమాన్" బృందాలు రాత్రంతా నిరంతరం పర్యవేక్షించాయి. అధునాతన థర్మల్ డ్రోన్ల సహాయంతో పులి కదలికలను నిశితంగా గమనించగా, ప్రస్తుతం పులి నెలకోట సమీపంలోని కొండ ప్రాంతంలోనే ఉన్నట్లు గుర్తించారు.ప్రజల భద్రత దృష్ట్యా పులి గ్రామాల వైపు వెళ్లకుండా అటవీ శాఖ ప్రత్యేక చర్యలు చేపడుతోంది. గత రాత్రి నుంచి సోమవారం ఉదయం వరకు కొత్తగా పశువులపై దాడులు లేదా పశువుల మరణాలు జరిగినట్లు ఎటువంటి సమాచారం అందలేదని అధికారులు తెలిపారు. ప్రస్తుతం పరిస్థితి ప్రశాంతంగా ఉందన్నారు.అటవీ శాఖ ప్రత్యేక రెస్క్యూ బృందాలు, ట్రాంక్విలైజేషన్ బృందాలు, డ్రోన్ బృందాలు, ఫీల్డ్ సిబ్బంది వ్యూహాత్మక ప్రాంతాల్లో మోహరించి పులి కదలికలను నిరంతరం గమనిస్తున్నట్లు వెల్లడించారు. అవసరమైతే తక్షణ చర్యలు తీసుకునేందుకు అన్ని బృందాలు సిద్ధంగా ఉన్నాయని పేర్కొన్నారు.గ్రామాల్లో పబ్లిక్ అడ్రస్ సిస్టమ్ ద్వారా ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామని, అనవసరంగా కొండ ప్రాంతాలకు వెళ్లవద్దని, పశువులను అడవి అంచుల్లో లేదా గ్రామ శివార్లలో వదిలివేయకుండా రాత్రి సమయంలో సురక్షిత ప్రాంతాల్లో ఉంచాలని సూచించారు.

రంపచోడవరం జిల్లా అటవీ శాఖాధికారి రామచంద్ర రావు పర్యవేక్షణలో క్షేత్రస్థాయిలో సిబ్బంది నిరంతరం విధులు నిర్వహిస్తున్నారని, ప్రజల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ పరిస్థితిని 24 గంటలూ పర్యవేక్షిస్తున్నట్లు అధికారులు తెలిపారు. వదంతులను నమ్మవద్దని, పులి కదలికలకు సంబంధించిన సమాచారం ఉంటే వెంటనే అటవీ శాఖ అధికారులకు తెలియజేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## గోకవరంలో మలేరియా వ్యతిరేక మాసోత్సవాలు చేపట్టిన డా.తిరన్, డా.నిఖిత






**గోకవరం పెన్ పవర్ జూన్ 08:-** జి.కొత్తపల్లి పి.హెచ్.సి వైద్యాధికారి డా. తిరన్, డా. నిఖిత పర్యవేక్షణ లో మండలం లోని పలు గ్రామాలలో "మలేరియా వ్యతిరేక మాసోత్సవాలు"లో భాగంగా వివిధ కార్యక్రమాలు నిర్వహించడమైనది. వైద్య ఆరోగ్య సిబ్బంది డెంగ్యూ, మలేరియా,చికెన్గున్య వంటి వ్యాధులు వ్యాప్తి చెందకుండా నిర్మూలన చేయాలని, పల్లపు ప్రాంతాలలో నీటినిల్వలు లేకుండా చూడాలని, ప్రతీ శుక్రవారం ఫ్రై డే డ్రై డే నిర్వహించునపుడు వైద్య సిబ్బందికి సహకరించాలని తెలిపారు. ఈ కార్యక్రమం లో భాగంగా మండలంలోని అన్ని ప్రభుత్వ వసతి గృహాలలో దోమల నిర్మూలన కు స్ప్రేయింగ్ కార్యక్రమం నిర్వహిస్తున్నారని తెలిపారు.సోమవారం గోకవరం సంజీవయ్య నగర్ లో ఉన్న సాంఘిక సంక్షేమ హాస్టల్, ఎమ్.డి. ఓ ఆఫీస్ ప్రాంగణంలో గల ఎస్.టి. పోస్ట్ మెట్రిక్ బాలుర హాస్టల్ లోను దోమల నివారణ మందును స్ప్రే చేయిశీచారు ప్రతీ ఒక్కరూ మలేరియాను అంత మొందించడానికి కృషి చేస్తామని జి . కొత్తపల్లి ఆరోగ్య సిబ్బంది ప్రతిజ్ఞ చేసారు. హాస్టల్ స్ప్రేయింగ్ నందు ఎమ్.పి.హెచ్.ఏ లు పవన్, రమణ, ఆచారి లు మరియు గోకవరం గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## జిల్లా పోలీస్ పి.జి.ఆర్.ఎస్ లో 40 ఫిర్యాదులు




**రాజమహేంద్రవరం, పెన్ పవర్, జూన్ 8** ఒ:రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న "ప్రజా సమస్యల పరిష్కార వేదిక "పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రెసెల్ సిస్టం", (పి.జి.ఆర్.ఎస్) కార్యక్రమాన్ని తూర్పుగోదావరి జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ డి. నరసింహ కిషోర్ ఆదేశాల మేరకు ఎస్పీ (లా అండ్ ఆర్డర్) ఏ.వి. సుబ్బరాజు సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించారు. జిల్లా నలుమూలల నుండి వచ్చిన ప్రజల నుంచి వివిధ రకాల అర్జీలను స్వీకరించి వారి సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకుని నేరుగా సంబంధిత స్టేషన్ పోలీసు అధికారులతో ఫోన్లో మాట్లాడి ఫిర్యాది దారుల సమస్యలను చట్ట పరిధిలో పరిష్కరించి, సత్వరమే న్యాయం చేయవలసినదిగా ఉత్తర్వులు ఇచ్చినారు. నేటి పోలీసు పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెసెల్ సిస్టం కార్యక్రమానికి 40 ఫిర్యాదులు రాగా, వీటిలో సివిల్ కేసులు, కుటుంబ సమస్యల గురించి, చీటింగ్ , కొట్లాట కేసులకు సంబంధించిన ఫిర్యాదులు స్వీకరించారు.

## రాజ్యసభ సభ్యులగా నామినేషన్ వేసిన వారికి శుభాకాంక్షలు తెలియజేసిన బొలిశెట్టి



**తాడేపల్లిగూడెం. పెన్ పవర్. జూన్ 08:**రాజ్యసభ సభ్యులు సోమవారం నామినేషన్ కి జనసేన పార్టీ అధ్యక్షులు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పిలుపు మేరకు వెళ్లి వారికి శుభాకాంక్షలు తెలియజేసిన తాడేపల్లిగూడెం నియోజవర్గం శాసనసభ్యులు ప్రభుత్వ విప్పు బొలిశెట్టి శ్రీనివాస్ జనసేన ఎమ్మెల్యే లు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఖాళీ అయిన రాజ్యసభ స్థానాలకు టీడీపి తరపున చింతకాయల విజయ్ , సానా సతీష్ , భాష్యం రామకృష్ణ నామినేషన్ దాఖలు చేసిన సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్నారు..ఈ సందర్భంగా జనసేన తరపున వారి అభ్యర్థిత్వాన్ని ప్రతిపాదిస్తూ సంతకం చేయడం జరిగింది. అనంతరం జనసేన, తెలుగుదేశం పార్టీల ఎమ్మెల్యేలు, కార్పొరేషన్ చైర్మన్లు, ముఖ్య నాయకులతో కలిసి రాజ్యసభ అభ్యర్థులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేసారు.

Printed by Published by GANTYADA APPARAO on behalf of GANTYADA APPARAO, printed at printed at SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS FLAT NO: 504, Bharat Towers, 5th lane, Dwaraka Nagar, Visakhaptanam, Andhrapradesh-530016, and published at Flat No F2, Nihar towers, Srinagar, kakinada, kakinada District, Andhrapradesh -533003 Editor: GANTYADA APPARAO. Mobile : 9059465965, RNI : APTEL/2017/73154 , editorpenpower@gmail.com

## సమయానికి రారు..అంగన్‌వాడీ సెంటర్‌ను తెరవరు



**ఏలూరు జూన్ 8 పెన్ పవర్** :ఏలూరు ప్రాజెక్టు పరిధిఅలోని చాటపర్రు సెక్టార్ పరిధిలోని అంగన్ వాడీ కేంద్రాల సిబ్బంది సూపర్‌వైజర్ పర్యవేక్షణ లేక సిబ్బంది పూర్తిగా సమయపాలన పాటించక పోవడంతో అంగన్ వాడీ కేంద్రాలు నిర్ణీత సమయానికి తెరుచుకోవడంలేదని చిన్నారుల తల్లి తండ్రులు, బాలింతలు,గర్భిణులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.శనివారం ఏలూరు మండలం మాదేపల్లి అంగన్ వాడీ కేంద్రం సెంటర్ నెం.83 ఉయం 10 గంటలైనా సెంటర్ తెరువలేదు.సిబ్బంది ఎంత సేపటికీ రాక పోవడంతో చిన్నారులు,గర్భిణులు,బాలింతలు, వేచి చూపి వెనుతిరిగారు.ఈ సెంటర్‌లో 83,84నెంబరు కేంద్రాలు నిర్వహిస్తున్నారు.ఇద్దరు ఆయాలు,ఇద్దరు టీచర్లు ఉన్నా సెంటర్ నిర్ణీత సమయానికి తెరుచుకోలేదు.అంగన్ వాడీ కేంద్రంలో రెండు సెంటర్లకు కలిపి 15మంది వరకు చిన్నారులు ఉన్నారు.కేంద్రానికి సంభందించిన పోషణ్ వాటిక లింగారిగూడెంలో ఉండడంతో చిన్నారులకు,బాలింతలకు,గర్భిణులకు పోషకాహారం అందడంలేదని వాపోతున్నారు.ఈ రెండు సెంటర్లకు సంభందించి టిహెచ్‌ఆర్ ఆర్ కోసం లబ్దిదారులు వేచి చూడాల్సిన పరిస్ధితి నెలకొంది. ఎప్పుడు ఇస్తారోనని ప్రతి నెలా మహిళలకు నిరీక్షణ తప్పడం లేదని వాపోతున్నారు.ఏలూరు ప్రాజెక్టు చైల్డ్ డెవలప్‌మెంట్ ప్రాజెక్టు అధికారులు చాటపర్రు సెక్టార్ లోని అంగన్ వాడీ కేంద్రాల సిబ్బంది పనితీరును మెరుగు పరచాలని కోరుతున్నారుద

## హుస్సేన్ కుటుంబ సభ్యులకు న్యాయం చేయాలని నిరసన

**తాళ్ళపూడి, పెన్ పవర్, జూన్ 8:** తీవ్ర పని ఒత్తిడి కారణంగా ఇటీవల ఆత్మహత్య చేసుకున్న కర్నూలు జిల్లాకు చెందిన విఆర్వో మహమ్మద్ హుస్సేన్. విఆర్ఓ కుటుంబంను ప్రభుత్వం ఆదుకొని, న్యాయం చేయాలని, ఆ సంఘటన పై రాష్ట్ర జేఏసీ అమరావతి అధ్యక్షులు రవీందర్ రాజు పిలుపుమేరకు తాళ్ళపూడి తహశీల్దార్ కార్యాలయ సిబ్బంది దశల వారి నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో విఆర్వోలు, సర్వేయర్లు, విఆర్ఏలు తదితరులు పాల్గొన్నారు.

## యోగాంధ్ర-2026ను విజయవంతం చేయాలి

**జిల్లా కలెక్టర్ కె. దినేష్ కుమార్**

**గంగవరం /రంపచోడవరం, పెన్ పవర్, జూన్ 8:** యోగాంధ్ర-2026 కార్యక్రమాన్ని జిల్లాలో అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించి విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ కె. దినేష్ కుమార్ అధికారులను ఆదేశించారు. సోమవారం పీజీఆర్ఎస్ అనంతరం జిల్లా, మండల స్థాయి అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన దిశానిర్దేశం చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో సుమారు 80 వేల మంది భాగస్వామ్యంతో యోగా కార్యక్రమాలు నిర్వహించనున్న నేపథ్యంలో ప్రతి అధికారి సమన్వయంతో పనిచేయాలని సూచించారు. పోలవరం జిల్లా ప్రకృతి, పర్యాటక విశిష్టతలను రాష్ట్ర, జాతీయ స్థాయిలో చాటిచెప్పేందుకు యోగాంధ్ర కార్యక్రమాన్ని వేదికగా వినియోగించుకోవాలని అన్నారు.జూన్ 9, 14, 21 తేదీల్లో జిల్లాలో వెయ్యి మంది చొప్పున పాల్గొనే భారీ సామూహిక యోగా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. డీఆర్‌డీఏ, డీడబ్ల్యూఎంఏ, ఐటీడీఏ, పంచాయతీరాజ్, గిరిజన సంక్షేమ శాఖలు ప్రజల భాగస్వామ్యాన్ని పెంచేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. యోగా నమోదు ప్రక్రియలో ఎంపీడీవోలు వ్యక్తిగత బాధ్యతతో లక్ష్యాలను సాధించాలని ఆదేశించారు.జిల్లా యోగాంధ్ర నోడల్ అధికారి, జాయింట్ కలెక్టర్ సూరపాటి ప్రశాంత్ కుమార్ మాట్లాడుతూ జూన్ 9న మారేడుమిల్లిలోని ది వుడ్స్ రిసార్ట్స్‌లో వెయ్యి మంది గిరిజనులు, అధికారులు, యోగా అభ్యాసకులతో భారీ సామూహిక యోగా కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. భారత ప్రభుత్వ ఆయుష్ మంత్రిత్వ శాఖ రూపొందించిన కామన్ యోగా ప్రోటోకాల్ ప్రకారం 45 నిమిషాలపాటు యోగా సాధన నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.కార్యక్రమాల నిర్వహణ, ప్రజల భాగస్వామ్యం, అవసరమైన ఏర్పాట్లపై జాయింట్ కలెక్టర్ ఎంపీడీవోలతో టెలీకాన్ఫరెన్స్ నిర్వహించి అధికారులకు మార్గనిర్దేశం చేశారు.

## జనసైన మండలస్థాయి సమావేశం

- స్థానిక సంస్థల ఎన్నికలకు జనసైనికులు సిద్ధం కావాలి
- కోత్తపేట నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జీ బండారు శ్రీనివాస్



**ఆలమూరు, పెన్ పవర్, జూన్ 08;**రానున్న స్థానిక సంస్థల ఎన్నికలకు జనసైని కులు సిద్ధం కావాలని కొత్త పేట నియోజకవర్గ జనసేనపార్టీ ఇన్చార్జ్ బండారు శ్రీనివాస్ పేర్కొన్నారు. సోమవారం మండల కేంద్రమైన ఆలమూరు శ్రీకృష్ణదేవరాయలు కాపు కల్యాణమండపంలో మండల జనసేన పార్టీ అధ్యక్షుడు సూరపురెడ్డి సత్య అధ్యక్షతన జనసేన మండలస్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో బండారు శ్రీనివాస్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికలు దగ్గర పడుతున్న తరుణంలో తమ సత్తా చాటేందుకు సిద్ధం కావాలన్నారు. కూటమి అభ్యర్థుల విజయానికి తమ పార్టీ సైనికులు గెలుపునకు కృషి చేయాలన్నారు. అందరూ సమన్వయంతో సంఘటితంగా కూటమి పార్టీ ఎంపిక చేసిన అభ్యర్థుల విజయానికి అందరూ సమష్టిగా పనిచేయాలని,మండలంలోని 18 గ్రామాల్లో జనసేన పటిష్టతకు కృషి చేయాలన్నారు. జనసైనికులు, వీరమహిళలు, మండలస్థాయి నాయకులు పాల్గొన్నారు.

## రాజకీయ అజెండా లేని పవన్ తో మరో ప్రాంతీయ ఉద్యమనికి కేసీఆర్ కుట్ర ?




- తెలంగాణా ఆవిర్బవ రోజున పవన్ అనవసర హంగామా
- రాష్ట్రీయ ప్రజా కాంగ్రెస్
- అధ్యక్షులు మేడా శ్రీనివాస్ విమర్శ

**రాజమహేంద్రవరం పెన్ పవర్, జూన్ 8:**తెలంగాణాలో కేసీఆర్ ను ప్రజలు నమ్మే స్థితిలో లేరని, రాజకీయ అజెండా లేని పవన్ కళ్యాణ్ ను పావుగా ఉపయో గించుకొని తెలంగాణ లో మరో ప్రాంతీయ ఉద్యమనికి కేసీఆర్ కుట్ర చేస్తున్నారని రాష్ట్రీయ ప్రజా కాంగ్రెస్ వ్యవస్థాపక అధ్యక్షులు మేడా శ్రీనివాస్ ఆరోపించారు. పార్టీ సీనియర్ సెక్యులర్ పెండ్యాల కామరాజు అధ్యక్షతన అర్పిసి ప్రధాన కార్యాలయంలో పార్టి వారాంతపు సభలో అర్పిసి వ్యవస్తాపక అధ్యక్షులు మేడా శ్రీనివాస్ మాట్లాడారు. బి ఆర్ ఎస్ పార్టి గా మారిన తదుపరి కేసీఆర్ టీఆర్ ఎస్ పార్టిని తెలంగాణా వాదులు బొందపెట్టడంతో రాజకీయ లబ్ది కోసం ప్రాంతీయ విద్వేషాలకు తెరలేపారన్నారు. కేసీఆర్ ప్రభుత్వ హయాంలోనే జన్వాడ లో చెరువు కబ్జా జరిగిందన్నారు. కబ్జాను దారి మళ్ళించటం, బి ఆర్ ఎస్ కి మేలు చేయటానికే తెలంగాణా ఆవిర్బవ దినోత్సవాన్ని పవన్ కళ్యాణ్ అవకాశంగా మార్చుకున్నారని ఆరోపించారు. కబ్జా ఆరోపణలకు సమాధానం చెప్పే ముందు పవన్ కళ్యాణ్ ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్య మంత్రి పదవికి రాజీనామా చేసి తన నిజాయితీని చాటలన్నారు.

కబ్జా పై రేవంత్ రెడ్డి ప్రభుత్వ ఉదాశీనత పై అనేక అనుమానాలు వ్యక్తమవు తున్నాయని, తెలంగాణా ప్రభుత్వం న్యాయ విచారణ జరిపించాలని మేడా డిమాండ్ చేసారు.

**పవన్ కళ్యాణ్ కు తెలంగాణ రాజకీయాలు అవసరమా ?**

విభజన అనంతరం ఆంధ్రప్రదేశ్ భవిష్యత్ పై కనీస ధ్యాస పెట్టని పవన్ కళ్యాణ్ కు తెలంగాణ రాజకీయాలు అవసరమా అని ప్రశ్నించారు. పవన్ కళ్యాణ్ కు స్థిరమైన పార్టీ అజెండా, రాజకీయ సిద్ధాంతాలు లేవన్నారు. ఆంధ్రప్రదేశ్ కు ప్రత్యేక హోదా, విభజన హామీలు కోసం కేంద్రం వద్ద నోరు మెదపలేని పవన్ కళ్యాణ్ విలువలు కోసం మాట్లాడడాన్ని ఆయన ఏద్దేవా చేసారు. పవన్ కళ్యాణ్ రాజకీయ లక్ష్యం రాష్ట్ర ప్రయోజనాలకు ఉపయోగ పడక పోగా రాష్ట్ర భవిష్యత్ ను నిర్వీర్యం చేస్తున్నాయని విమర్శించారు. పవన్ కళ్యాణ్ కు రాజకీయ లబ్ధి లేక పోయినా కొన్ని కార్పొరేట్ రాజకీయ పార్టిలకు మార్కెటింగ్ సి ఈ ఓ పాత్ర కు ఖరైదైన ప్రత్యేకత వుంటుందన్నారు. రెండు రాష్ట్రాలు ఐఖ్యత తో కేంద్రం నుండి ఉభయ రాష్ట్రాల అభివృద్ధిని సాధించు కోవాలన్నారు. రెండు తెలుగు రాష్ట్రాల ప్రజలు కేసీఆర్ - పవన్ కళ్యాణ్ ల రాజకీయ కుట్రల పట్ల అప్రమత్తంగా వుండాలన్నారు. ఈ సమావేశం లో అర్పిసి సెక్యులర్స్ డి విరమణమూర్తి , వర్ధనపు శరత్ కుమార్ , దుద్దే త్రినాద్ , గుడ్ల సాయి దుర్గా ప్రసాద్ , బసా సోనియా , నాగూరి అన్నపూర్ణ , అడపా శేషగిరి , నున్నా గణేష్, బంకపల్లి సత్తిబాబు, ఆకాశం కిరణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు .

03
ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో
కోర్టు పబ్లికేషన్ యాడ్స్
కేవలం
యాడ్ 500/-
'పో. 12 సెం.మీ, వె. 8 సెం.మీ'
'మరిన్ని వివరాలకు సంప్రదించండి '
93948 55244
షరతులు వర్తిస్తాయి

## చంద్రబాబు వెన్నుపోటును ప్రజల్లోకి తీసుకువెళ్లాలి



**వై.సి.పి జిల్లా పార్టీ అధ్యక్షులు చెల్లుబోయిన వేణు పిలుపు**

**రాజమహేంద్రవరం, పెన్ పవర్, జూన్ 8**

చంద్రబాబు ప్రజలకు పొడుస్తున్న వెన్నుపోటు ను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకువెళ్లాలని వై.సి.పి జిల్లా పార్టీ అధ్యక్షులు చెల్లుబోయిన వేణు పిలుపు ఇచ్చారు. చంద్రబాబు వెన్నుపోటు కార్యక్రమంలో భాగంగా చంద్రబాబు రెండు సంవత్సరాల పాలన పై సోమవారం స్థానిక బొమ్మూరు రూరల్ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నాయకుల సమావేశం, ఫోటో ప్రదర్శన నిర్వహించారు.

ఈ సమావేశంలో గడిచిన రెండేళ్లలో చంద్రబాబు నాయుడు కూటమి ప్రభుత్వం రాష్ట్రాన్ని అదోపతి పాలు చేసిందని, హత్య రాజకీయాలు అరాచకాలపై ఫోటో ఎగ్జిబిషన్ లో ప్రదర్శిస్తామని చెల్లుబోయిన వేణు గోపాలకృష్ణ తెలిపారు

రెండేళ్ల పరిపాలన పూర్తయిన సందర్భంగా ప్రతి నాయకుడు, కార్యకర్త తమ వంతు బాధ్యతగా పార్టీని నియోజవర్గ, మండల, గ్రామ వార్డు స్థాయిల్లో ప్రతి ఇంటికి తిరిగి ప్రజలను చైతన్య పరుస్తూ చంద్రబాబు ప్రజలకు పొడిచిన వెన్నుపోట్లను వివరిస్తూ పార్టీని మరింతగా ప్రజలకు చేరువ చేయాలన్నారు. నిరుద్యోగ భృతి , రైతు భరోసా ,ఎస్సీ ఎస్టీ బీసీ వర్గాల 50 సంవత్సరాలకే పింఛన్ పథకం ,ఇవన్నీ కూడా ప్రజలకు తెలియజేప్పి వారిని చైతన్య పరచే విధంగా కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శులు నక్క రాజబాబు, గిరిజాల బాబు, దూలం వెంకన్న బాబు, అంగార సత్యప్రియ, బొప్పన సుబ్బారావు, ఆచంట కళ్యాణ్, చాప రాజా, వెయ్యల రాజేష్, ముద్దాల అను, ముత్యాల పోసికుమార్,షట్టర్ భాష అమిద్ భాష ఇబ్రహీం భాష షేక్ నిజామ్,చొల్లంగి సత్యగిరి, పల్లేటి చిన్న, పడమటి కామరాజు, షేక్ బాబు దాసరి ధర్మ, ముత్యాల జాన్,గూటం రాజు మోర్త పావనమూర్తి, ఓధూరి రామకృష్ణ,ఆరిగేల హరీష్,,మేడిశెట్టి కిరణ్,పేట రామకృష్ణ,కొల్లి వెంకటరత్నం పెనుమాక సునీల్, కల్లూరి చైతన్య, ఇమామ్ బాబ్జి, కొల్లి నాగరాజు,బత్తిన శ్రీధర్,వెంకటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు

## పీజీఆర్ఎస్ అర్జీల పరిష్కారానికి అత్యంత ప్రాధాన్యం



- పీజీఆర్ఎస్‌లో 152, రెవెన్యూ క్లినిక్‌లో 35 అర్జీల స్వీకరణ
- ఈ-ఆఫీస్ ద్వారానే అన్ని ఉత్తర ప్రత్యుత్తరాలు నిర్వహించాలి
- కలెక్టర్ దినేష్ కుమార్

**గంగవరం /రంపచోడవరం, పెన్ పవర్, జూన్ 8:** ప్రజా సమస్యల పరిష్కారంలో భాగంగా నిర్వహించిన పీజీఆర్ఎస్‌లో అందిన అర్జీలకు అత్యంత ప్రాధాన్యం ఇచ్చి నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ కె. దినేష్ కుమార్ అధికారులను ఆదేశించారు. సోమవారం ఐటీడీఏ పీజీఆర్ఎస్ సమావేశ మందిరంలో నిర్వహించిన కార్యక్రమంలో మొత్తం 152 అర్జీలు, రెవెన్యూ క్లినిక్‌లో 35 అర్జీలు స్వీకరించినట్లు తెలిపారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అర్జీలను స్వీకరించే సమయంలోనే సంబంధిత వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని, సమస్యలపై క్షేత్రస్థాయిలో విచారణ జరిపి వాస్తవ పరిస్థితులకు అనుగుణంగా పరిష్కార చర్యలు చేపట్టాలని సూచించారు. మొక్కుబడి సమాధానాలకు తావు లేకుండా సమస్య పరిష్కారంలో ఖచ్చితత్వం పాటించాలని అధికారులను ఆదేశించారు.జిల్లా ఏర్పడి ఐదు నెలలు గడిచినా కొన్ని శాఖల్లో ఇప్పటికీ నోట్ ఫైల్ విధానం కొనసాగుతుండటంపై అసంతృప్తి వ్యక్తం చేసిన కలెక్టర్, ఇకపై అన్ని ఉత్తర ప్రత్యుత్తరాలు తప్పనిసరిగా ఈ-ఆఫీస్ ద్వారానే నిర్వహించాలని స్పష్టం చేశారు. దీనివల్ల పారదర్శకత, శాశ్వత రికార్డు నిర్వహణ, వేగవంతమైన పరిష్కారం సాధ్యమవుతుందని పేర్కొన్నారు.శాఖల వారీగా పెండింగ్ అర్జీలను సమీక్షించిన కలెక్టర్, అడ్డతీగల, రంపచోడవరం, వై.రామవరం మండలాల్లో పెండింగ్‌లు అధికంగా ఉన్నాయని తెలిపారు. సమస్య పరిష్కారం కాకపోయినా పరిష్కరించినట్లు నివేదికలు ఇవ్వడం సరికాదని హెచ్చరించారు. జిల్లాలో పెండింగ్‌లో ఉన్న అర్జీల్లో సుమారు 40 శాతం రెవెన్యూ శాఖకు సంబంధించినవేనని పేర్కొంటూ ప్రత్యేక డ్రైవ్ నిర్వహించాలని జాయింట్ కలెక్టర్ సూరపాటి ప్రశాంత్ కుమార్‌ను ఆదేశించారు.పీజీఆర్ఎస్ అర్జీల పరిష్కారంలో ఆడిటింగ్ విధానాన్ని పటిష్టంగా అమలు చేయాలని, గ్రామీణ నీటి సరఫరా శాఖలో పెండింగ్‌లు లేకపోవడం, వైద్య ఆరోగ్య శాఖలో కేవలం 8 శాతం మాత్రమే పెండింగ్ ఉండడం అభినందనీయమని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రజలతో మర్యాదపూర్వకంగా వ్యవహరించడం ద్వారా ప్రభుత్వంపై విశ్వాసం పెంపొందుతుందని తెలిపారు.కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ సూరపాటి ప్రశాంత్ కుమార్, ఆర్డీవో కె. స్వాతి, డీఆర్ఓ పి. అంబేద్కర్, జిల్లా అధికారులు, తహసీల్దార్లు, ఎంపీడీవోలు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## జిల్లాలో 16,578 మంది రైస్ కార్డు సభ్యుల ఈ-కేవైసీ పెండింగ్



- రేషన్ పంపిణీ సమయంలో తప్పనిసరిగా పూర్తి చేయాలి
- జాయింట్ కలెక్టర్ ప్రశాంత్ కుమార్

**గంగవరం /రంపచోడవరం, పెన్ పవర్, జూన్ 8:** జిల్లాలో రైస్ కార్డుదారుల ఈ-కేవైసీ ప్రక్రియను వేగవంతం చేసి పెండింగ్‌లో ఉన్న కేసులను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ సూరపాటి ప్రశాంత్ కుమార్ అధికారులను ఆదేశించారు. రైస్ కార్డుల ద్వారా సంక్షేమ పథకాల అమలులో పారదర్శకత, సమర్థత పెంపొందించేందుకు ప్రతి అర్హ కుటుంబ సభ్యుడు తప్పనిసరిగా ఈ-కేవైసీ పూర్తి చేయాల్సి ఉందన్నారు.జిల్లాలో మొత్తం 3,28,018 యూనిట్లు ఉండగా, వాటిలో 3,01,851 యూనిట్ల ఈ-కేవైసీ పూర్తయిందని తెలిపారు. ఐదేళ్లలోపు వయస్సు కారణంగా మినహాయింపు పొందిన 9,589 యూనిట్లను మినహాయిస్తే ప్రస్తుతం 16,578 యూనిట్ల ఈ-కేవైసీ పెండింగ్‌లో ఉన్నట్లు వెల్లడించారు.రాబోయే రేషన్ పంపిణీ సమయంలో డీలర్లు కుటుంబ సభ్యుల ఈ-కేవైసీని తప్పనిసరిగా పూర్తి చేయించాలని, అలాగే మరణించిన సభ్యుల పేర్లను రైస్ కార్డుల నుంచి తొలగించే ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు. ఈ మేరకు అన్ని ఎంపీడీవోలకు ప్రత్యేక ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు.యేటపాక, అడ్డతీగల, రాజవొమ్మంగి, చింతూరు, గంగవరం, గుర్రేడు, రంపచోడవరం, దేవీపట్నం, వీఆర్‌పురం, మారేడుమిల్లి, వై.రామవరం, కూనవరం మండలాల్లో ఈ-కేవైసీ పెండింగ్ కేసులు ఉన్నాయని పేర్కొన్నారు. అర్హులైన ప్రతి కుటుంబ సభ్యుడి ఈ-కేవైసీ పూర్తి చేయడం ద్వారా రేషన్ పంపిణీ వ్యవస్థలో పారదర్శకత పెరిగి, సంక్షేమ పథకాల ప్రయోజనాలు నిజమైన లబ్ధిదారులకు చేరుతాయని జాయింట్ కలెక్టర్ తెలిపారు.ఇంచార్జి జిల్లా పౌర సరఫరాల అధికారి కె. విజయభాస్కర్ ప్రతిరోజూ ఎంపీడీవోలు, రేషన్ డీలర్లతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించి పురోగతిని సమీక్షించాలని ఆదేశించారు.

## ప్రతి ఓటును క్షుణ్ణంగా పరిశీలించాలి



**ఓటరు జాబితాలో లోపాలపై అధికారులకు ఫిర్యాదు చేయాలి**

**బూత్, క్లస్టర్ ఇంచార్జీలు అప్రమత్తంగా ఉండాలి**

**ఎమ్మెల్యే మిరియాల శిరీషాదేవి**

**గంగవరం /రాజవొమ్మంగి, పెన్ పవర్, జూన్ 8**: ఓటరు జాబితాలో ఉన్న ప్రతి ఓటరు వివరాలను క్షుణ్ణంగా పరిశీలించి, లోపాలు గుర్తిస్తే వెంటనే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని రాష్ట్ర ఎస్టీ సంక్షేమ కమిటీ చైర్‌పర్సన్, ఎమ్మెల్యే మిరియాల శిరీషాదేవి సూచించారు.సోమవారం రాజవొమ్మంగి మండలం వట్టిగెడ్డలోని తన క్యాంపు కార్యాలయంలో బూత్, క్లస్టర్ ఇంచార్జీలకు ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ (ఎస్‌ఐఆర్)పై నిర్వహించిన అవగాహన సదస్సులో ఆమె పాల్గొని మాట్లాడారు.ఓటరు జాబితా పరిశీలనలో బూత్ స్థాయి అధికారులు (బీఎల్‌ఓలు) ఇంటింటికీ వెళ్లి వివరాలు సేకరించారా లేదా అనే విషయంపై పార్టీ శ్రేణులకు అవగాహన ఉండాలని ఆమె అన్నారు. ఓటరు పేరు అనవసరంగా తొలగించబడినా, ఇతర బూత్‌కు మార్చబడినా వెంటనే సరిచేసుకునేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.ఒకే వ్యక్తి పేరు రెండు లేదా అంతకంటే ఎక్కువ చోట్ల ఉంటే వాటిని గుర్తించి, సరైన బూత్‌లో మాత్రమే కొనసాగించి మిగిలిన పేర్లను తొలగించే ప్రక్రియపై అవగాహన కలిగి ఉండాలన్నారు. అలాగే 18 సంవత్సరాలు పూర్తి చేసుకున్న అర్హులైన యువతను కొత్త ఓటర్లుగా నమోదు చేయించేలా చర్యలు చేపట్టాలని కోరారు.నకిలీ ఓటర్ల అంశంపై ప్రత్యేక అప్రమత్తత అవసరమని పేర్కొంటూ, క్లస్టర్, బూత్ ఇంచార్జీలు స్థానిక నాయకులతో కలిసి ఓటరు జాబితాను సమగ్రంగా పరిశీలించాలని సూచించారు. గుర్తించిన లోపాలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి చేర్పులు, మార్పులు చేయించాలని చెప్పారు. ఈ ప్రక్రియలో నిర్లక్ష్యం వహిస్తే ఓట్లు గల్లంతయ్యే ప్రమాదం ఉందని హెచ్చరించారు.కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ లోతా లక్ష్మణరావు, సొసైటీ అధ్యక్షుడు ముప్పన కేశవ్, పార్టీ నాయకులు, బూత్, క్లస్టర్ ఇంచార్జీలు పాల్గొన్నారు.

# నగర పాలక సంస్థకు, పేపర్ మిల్లుకు షోకాజ్ నోటీసులు





**రాజమహేంద్రవరం, పెన్ పవర్, జూన్ 8 :**గోదావరి నది కాలుష్య నివారణపై డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సోమవారం అమరావతిలో సచివాలయంలో సమీక్ష నిర్వహించారు. ఇటీవల రాజమహేంద్రవరంలో రానున్న పుష్కర గోదావరి పుష్కరాల నిర్వహణ దృష్టిలో పెట్టుకొని గోదావరి నది పరివాహక ప్రాంతాలను గోదావరిలో కలిసే నగర కాలుష్యాన్ని , అదేవిధంగా ఆంధ్ర పేపర్ మిల్లు రసాయనిక కాలుష్య కారకాలను నిశితంగా పరిశీలించిన సంగతి విధితమే. ఈ క్రమంలో నియంత్రమండలి, నగరపాలక సంస్థ , జిల్లా అధికారులు, చివరకు సంబంధిత జిల్లా మంత్రి కందుల దుర్గేష్ నిర్లక్ష్యంపై సీఎం పవన్ కళ్యాణ్ ఆగ్రహం వ్యక్తం చేసిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో కాలుష్య నియంత్రణ మండలి ఇచ్చిన నివేదికలపై పవన్ సచివాలయంలో సమీక్షించారు. ఆ నివేదికలో నిర్దేశిత పరిమాణం కంటే ప్రమాదకర రసాయనాలు గోదావరిలో కలుస్తున్నట్లు నివేదికలు వెల్లడించాయి. దాంతో ఆంధ్రా పేపర్ మిల్స్ కు షోకాజ్ నోటీసులు ఇవ్వాలని పవన్ ఆదేశించారు. పర్యవేక్షణ బాధ్యత విస్మరించిన రాజమహేంద్రవరం కార్పొరేషన్ కు కూడా నోటీసులు ఇచ్చారు.

# నేడు గోవిందగిరి ఆలయంలో తృతీయ వార్షికోత్సవ వేడుకలు

- ఉదయం 8 నుంచి 11 గంటల వరకు కోవిలాల్వార్ తిరుమంజనం
- ఆ సమయంలో దర్శనాలు నిలిపివేత



**గంగవరం /రంపచోడవరం, పెన్ పవర్, జూన్ 8:** పోలవరం జిల్లా రంపచోడవరం నియోజకవర్గంలోని ఐ.పోలవరంలో ఉన్న తిరుమల తిరుపతి దేవస్థానాల ఆధ్వర్యంలోని గోవిందగిరి శ్రీ వేంకటేశ్వర స్వామివారి ఆలయంలో మంగళవారం తృతీయ వార్షికోత్సవ వేడుకలు నిర్వహించనున్నట్లు ఆలయ అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా ఉదయం 8 గంటల నుంచి 11 గంటల వరకు కోవిలాల్వార్ తిరుమంజనం కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఆలయ అర్చకులు పార్థు స్వామి, మణికంఠ స్వామి వెల్లడించారు. ఈ సమయంలో స్వామివారి దర్శనాలు ఉండవని, అనంతరం ఉదయం 11 గంటల నుంచి సర్వదర్శనం పునఃప్రారంభమవుతుందని తెలిపారు. ఆలయ ఇన్స్పెక్టర్ అంచూరి శిరీష మాట్లాడుతూ భక్తులు ఈ విషయాన్ని గమనించి ఆలయ సిబ్బందికి సహకరించాలని, వార్షికోత్సవ కార్యక్రమాల్లో పాల్గొని స్వామివారి అనుగ్రహానికి పాత్రులు కావాలని కోరారు.

# మహిళా భద్రత, బాల్య వివాహాల నిరోధంపై అవగాహన సదస్సు




శక్తి యాప్ నమోదు, పోక్సో చట్టం, రోడ్డు భద్రతపై ప్రజలకు సూచనలు

**గంగవరం, పెన్ పవర్, జూన్ 9:** మహిళల భద్రత, బాల్య వివాహాల నిర్మూలన, చిన్నారుల రక్షణతో పాటు రోడ్డు భద్రతపై ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు గంగవరం మండలం పంద్రపొట్టుపాలెం గ్రామంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గంగవరం ఎస్సై వెంకయ్య పాల్గొని ప్రజలకు పలు ముఖ్యమైన అంశాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్సై వెంకయ్య మాట్లాడుతూ మహిళల రక్షణ కోసం రాష్ట్ర ప్రభుత్వం అందుబాటులోకి తీసుకువచ్చిన శక్తి యాప్‌ను ప్రతి మహిళ, యువతి తమ మొబైల్ ఫోన్‌లో నమోదు చేసుకోవాలని సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో ఈ యాప్ ద్వారా తక్షణ సహాయం పొందవచ్చని వివరించారు. బాల్య వివాహాలు చట్టరీత్యా నేరమని, బాలికల విద్యాభివృద్ధికి, ఆరోగ్యకరమైన భవిష్యత్తుకు అవి తీవ్ర ఆటంకంగా మారతాయని పేర్కొన్నారు. గ్రామాల్లో ఎక్కడైనా బాల్య వివాహాలు జరుగుతున్నట్లు సమాచారం తెలిసిన వెంటనే పోలీసులకు లేదా సంబంధిత అధికారులకు తెలియజేయాలని కోరారు. చిన్నారులపై లైంగిక నేరాలను నిరోధించేందుకు అమల్లో ఉన్న పోక్సో చట్టం గురించి వివరిస్తూ, పిల్లల భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. పిల్లలపై వేధింపులు, అనుమానాస్పద సంఘటనలు గమనించిన వెంటనే ఫిర్యాదు చేయాలని సూచించారు. రోడ్డు ప్రమాదాల నివారణలో భాగంగా ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని ఎస్సై సూచించారు. హెల్మెట్ ప్రాణ రక్షణలో కీలక పాత్ర పోషిస్తుందని, నిర్లక్ష్యం ప్రాణ నష్టాలకు దారితీస్తుందని హెచ్చరించారు. గ్రామస్థులు, యువత, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్న ఈ కార్యక్రమంలో పోలీసులు ప్రజల సందేహాలకు సమాధానాలు ఇచ్చి భద్రతా చర్యలపై మార్గనిర్దేశం చేశారు. మహిళల భద్రత, చిన్నారుల సంక్షేమం, రోడ్డు భద్రత కోసం పోలీసు శాఖ చేపడుతున్న కార్యక్రమాలకు ప్రజలు సహకరించాలని ఎస్సై వెంకయ్య కోరారు.

# గిరిజన సమస్యలపై గుర్తేడు మండలంలో ఎస్.టి. కమిషన్ చైర్మన్ విస్తృత పర్యటన





**గంగవరం /గుర్తేడు, పెన్ పవర్, జూన్ 8:**ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎస్.టి. కమిషన్ చైర్మన్ సోళ్ల బొజ్జి రెడ్డి సోమవారం పోలవరం జిల్లా గుర్తేడు మండలంలో విస్తృతంగా పర్యటించి గిరిజనుల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకున్నారు. మండలంలోని కదరికోట గ్రామంలో నిర్వహించిన భారీ సమావేశంలో ఆరు పంచాయతీల పరిధిలోని 49 గ్రామాల నుంచి 700 మందికి పైగా గిరిజనులు పాల్గొని తమ సమస్యలను చైర్మన్ దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా గిరిజనులు మాట్లాడుతూ మారుమూల గ్రామాల్లో రహదారులు, తాగునీటి సదుపాయాలు, వైద్య సేవలు అందుబాటులో లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని తెలిపారు. ముఖ్యంగా వర్షాకాలంలో రహదారులు దెబ్బతిని గ్రామాల రాకపోకలు పూర్తిగా నిలిచిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కొండపోడు వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తున్న గిరిజన రైతులు వ్యవసాయాభివృద్ధికి చెక్‌డ్యామ్‌ల నిర్మాణం అత్యవసరమని పేర్కొన్నారు. ప్రస్తుతం మండలంలో ఎనిమిది చెక్‌డ్యామ్‌లు శిథిలావస్థకు చేరాయని, వాటి పునర్నిర్మాణం చేపట్టాలని కోరారు. అలాగే సుమారు 200 కుటుంబాలకు తాగునీటి సౌకర్యం కల్పించేందుకు రిజర్వాయర్ నిర్మించాలని, దాని ద్వారా వెయ్యి ఎకరాల భూమికి సాగునీరు అందుతుందని వివరించారు. నూతనంగా ఏర్పడిన గుర్తేడు మండలంలో గిరిజన విద్యార్థుల కోసం జూనియర్ కళాశాల ఏర్పాటు చేయాలని గ్రామస్తులు విజ్ఞప్తి చేశారు. ప్రస్తుతం విద్యార్థులు విద్యాభ్యాసం కోసం రంపచోడవరం, మారేడుమిల్లి ప్రాంతాలకు వెళ్లాల్సి వస్తోందని తెలిపారు. మండల ఆసుపత్రిలో వైద్యుల కొరత తీవ్రంగా ఉందని, ప్రభుత్వ కార్యాలయ భవనాల నిర్మాణం చేపట్టి అన్ని శాఖల అధికారులు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని కోరారు. పెన్షన్లు, రేషన్ కార్డుల తొలగింపు కారణంగా అనేక గిరిజన కుటుంబాలు ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు కోల్పోతున్నాయని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. ధరగడ్డ పంచాయతీ పరిధిలో రహదారి సౌకర్యం లేక అనారోగ్యంతో ఉన్న వారిని ఇప్పటికీ డోలీల ద్వారా తరలించాల్సి వస్తోందని పేర్కొన్నారు. మూడు పంచాయతీలకు కలిపి ఒక అంబులెన్స్ కేటాయించాలని కోరారు. బొడ్డగండి గ్రామ ప్రజలు తమకు రేషన్ కార్డులు లేవని, తాగునీటి సమస్య తీవ్రంగా ఉందని తెలిపారు. బొడ్డగండి నుంచి డొంకరాయి వరకు రహదారి నిర్మాణంతో పాటు గిరిజన భూములకు అటవీ శాఖ అనుమతుల సమస్యలను పరిష్కరించి భూ హక్కుల పట్టాలు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం ఎస్.టి. కమిషన్ చైర్మన్ సోళ్ల బొజ్జి రెడ్డి మాట్లాడుతూ గిరిజనులు ప్రస్తావించిన ప్రతి సమస్యను సమగ్రంగా పరిశీలించి సంబంధిత శాఖల అధికారులతో చర్చించి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. గుర్తేడు మండల అభివృద్ధికి అవసరమైన రహదారులు, తాగునీటి పథకాలు, విద్య, వైద్యం, ప్రభుత్వ భవనాలు తదితర మౌలిక వసతుల కల్పనకు ఎస్.టి. కమిషన్ తరఫున పూర్తి సహకారం అందిస్తామని పేర్కొన్నారు.

# సానా సతీష్ బాబుకు శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ.



**కిర్లంపూడి/పెన్ పవర్, జూన్ 8:**తెలుగుదేశం పార్టీ తరపున రాజ్యసభ సభ్యత్వానికి అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసిన సానా సతీష్ బాబును ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. సోమవారం అమరావతిలోని అసెంబ్లీ భవనంలో ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఆర్ వనితారాణికి సానా సతీష్ బాబు తన నామినేషన్ పత్రాలను సమర్పించారు. ఈ సందర్భంగా ప్రత్తిపాడు నియోజకవర్గం నుంచి కూటమి నాయకులు,కార్యకర్తలతో కలిసి విజయవాడకు వెళ్లిన ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ,సానా సతీష్ బాబును కలిసి పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలియజేశారు. రాజ్యసభలో ఆంధ్రప్రదేశ్ ప్రజల ఆకాంక్షలను సమర్థవంతంగా ప్రాతినిధ్యం వహిస్తూ రాష్ట్ర అభివృద్ధికి కృషి చేయాలని ఎమ్మెల్యే సత్యప్రభ ఆకాంక్షించారు. సానా సతీష్ బాబు విజయం సాధించి రాష్ట్రానికి మరింత సేవ చేసే అవకాశం లభించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభతో పాటు రాష్ట్ర ఖాదీ గ్రామీణ పరిశ్రమల వైస్ చైర్మన్ కొమ్ముల కన్నబాబు,టీడీపి రాష్ట్ర కార్యదర్శి పర్వత సురేష్,ఎంపీపీలు గొల్లపల్లి బుజ్జి,గంటిమళ్ల రాజ్యలక్ష్మి,జగ్గంపేట నియోజకవర్గ అభివృద్ధి కమిటీ మెంబర్ భూపాలపట్నం ప్రసాద్,నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు కీర్తి వెంకట సుభాష్,ఏలేశ్వరం మండల పార్టీ అధ్యక్షులు జ్యోతుల పెదబాబు,ఏలేశ్వరం టౌన్ నాయకులు బొదిరెడ్డి గోపి,మూది నారాయణ స్వామి,బద్ది రామారావు,అమరాది వెంకటరావు,తమరాల సత్యనారాయణ పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వ వైఫల్యాలపై వైసీపీ సమావేశం



**జగ్గంపేట, పెన్ పవర్, జూన్ 8 :** కూటమి ప్రభుత్వ వైఫల్యాలపై జగ్గంపేటలో సోమవారం వైసిపి జగ్గంపేట ఇంచార్జ్ మాజీ మంత్రి తోట నరసింహం, రాష్ట్ర వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఉభయగోదావరి జిల్లాల విద్యార్థి విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ తోట శ్రీ రాంజీ ఆధ్వర్యంలో ప్రభుత్వ వైఫల్యాలను చెప్పే విధంగా ఇండోర్ మీటింగ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముందుగా నల్ల బెలూన్లు ఎగురవేసి నిరసన వ్యక్తం చేశారు. సభ ప్రాంగణంలో ఫొటో ఎగ్జిబిషన్ ఏర్పాటు చేయడం జరిగింది. రాష్ట్రంలో యువత, విద్యార్థులు, మహిళా, రైతులు పడుతున్న సమస్యలపై చర్చించారు. ఈ సమావేశంలో జగ్గంపేట నియోజకవర్గ వైస్సార్ కాంగ్రెస్ పార్టీ వివిధ అనుభంద కమిటీల అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.